## ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో సైన్స్ దినోత్సవం



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా వరంగల్ లోని ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లోని విద్యార్థులు సైన్స్, గణితం, సాంఘికం, తెలుగు, హిందీ, ఆంగ్లము, కంప్యూటర్, క్రీడలు, సంగీత సాహిత్యాలకు సంబంధించిన పలు రకాల నమూనాలను తయారు చేసుకొని ప్రదర్శించారు. ఈ ప్రదర్శనకు ముఖ్య అతిథిగా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ డి. హరినాథ్ తిలకించి, విద్యార్థులు తయారు చేసుకొని వచ్చిన ప్రయోగాలపై ప్రశ్నలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్ .సరితారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శనల వల్ల విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక నైపుణ్యాలలో ఎంతో అభివృద్ధిని సాధిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సైన్స్ విభాగానికి చెందిన క్రాంతి కుమార్, తిరుపతి, సరిత, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 01 మార్చి, 2025 | పేజీలు : 08


## నీటి ఎద్దడి నివారణ చర్యలు

మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : రానున్న ఎండాకాలంలో భూపాలపల్లి పట్టణ పరిధిలోని 30 వార్డులలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ బిరుదు శ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో వాటర్ సప్లై, ఎలక్ట్రిషన్ లకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్లు, మెటీరియల్స్, అటెండెన్స్ రిజిస్టర్లను కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆయన మాట్లాడుతూ, పట్టణంలో వీధి దీపాల అంతరాయం ఉండకుండా ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలని,అదేవిధంగా రానున్న వేసవికాలం లో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండుటకు ఎప్పటికప్పుడు వాటర్ లీకేజీలు లేకుండా వెంటనే మరమ్మత్తులు చేపించాలని మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ బి మానసకు, వాటర్, ఎలక్ట్రిషన్ సిబ్బందిని కోరారు. పట్టణంలోని వార్డు నెంబర్ 4, 23 (రాజీవ్ నగర్, కారల్ మార్క్స్ కాలనీ)లలో రానున్న వేసవికాలం దృష్ట్యా నీటి సరఫరా అయ్యే క్రమంలో ఇంటింటికి తిరుగుతూ ప్రతిరోజు నీటి సరఫరా సరిగా వస్తుందా లేదా అని ఆయా వార్డు ప్రజలను అడుగుతూ ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. నీటిని వృధా చేయకుండా ట్యాపు ఆఫ్ చేసుకోవాలని, వేసవి కాలంలో నీటి సమస్య రాకుండా, ప్రజలు ఇబ్బందులు పడకుండా ఒక్కొక్క వ్యక్తికి 135 లీటర్ల నీటిని మాత్రమే సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# నెలరోజులపాటు పోలీసు యాక్టు



ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధిః జిల్లాలో నెల రోజుల పాటు 30,30 (ఎ) పోలీసు యాక్ట్ అమలు లో ఉన్నట్లు జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెల రోజుల పాటు ( మార్చ్ 1వ తేది నుండి 31 వరకు ) జిల్లా వ్యాప్తంగా 30(30 ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ తెలిపారు. పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు,ప్రజాప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు ,నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్ సభలు సమావేశాలు నిర్వహించరాదని శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా ప్రజాధనానికి నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు ,ప్రజాప్రతినిధులు ,వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## సంస్కృతి, సంప్రదాయాలు అద్భుతం

ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి : ములుగు జిల్లా కేంద్రంలో సద్గురు శ్రీ సంత్ సేవా లాల్ 286 వ జయంతి ఉత్సవాలలో శుక్రవారం ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క మాట్లాడారు. ములుగు జిల్లా కేంద్రంలో సంత్ సేవాలాల్ గుడి నిర్మాణానికి స్థలం కేటాయించి నిధులు మంజూరు చేపించి త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు.

వివరాలు మెయిన్‌లో...





వివరాలు మెయిన్‌లో...

## మెదక్ జిల్లాలో ఇంటర్ పరీక్షలకు 6238మంది, 30 సెంటర్లు..

కలెక్టర్ రాహుల్‌రాజ్

## టెన్త్‌లో నూరు శాతం ఫలితాలు సాధించాలి

కలెక్టర్ రాహుల్ శర్మ



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : 10వ తరగతి ఫలితాల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధనపై శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో మండల విద్యా శాఖ అధికారులు, ప్రధాన ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, మార్చి 21 నుండి ఏప్రిల్ 4వ వరకు జరుగనున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా 21 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. 121 పాఠశాలలకు చెందిన 1725 మంది బాలురు, 1724 మంది బాలికలు మొత్తం 3449 మంది హాజరవుతున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి విజయం సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. సబ్జెక్టుల్లో వెనుకంజలో ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులకు నమూనా పరీక్షలు నిర్వహించి విద్యార్థులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని సూచించారు. విద్యార్థులను గ్రూపులుగా విభజించి ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు పరీక్షలు అంటే భయం లేకుండా నిస్సంకోచంగా వ్రాసే విధంగా సన్నద్ధం చేయాలని తెలిపారు. గత సంవత్సరం నూరు శాతం ఫలితాలు సాధించిన పాఠశాలల ఉపాధ్యాయులను అభినందించారు. అలాగే తక్కువ ఫలితాలు సాధించిన పాఠశాలల ఉపాధ్యాయులను కారణాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో గత సంవత్సరం 92.96 శాతం ఫలితాలు సాధించామని, ఈ సంవత్సరం అధిగమించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సమావేశం ప్రారంభానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేసి రామానుజం చిత్ర పటానికి పూల మాలలు వేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈఓ రాజేందర్, డిపిఆర్ఓ శ్రీనివాస్, పరీక్షల విభాగం ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా ఉమ్మడి పరీక్షల కార్యదర్శి చంద్ర శేఖర్, ఎంఈవోలు, పదానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి దిక్సూచిలా ఎదగాలి



ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి: సమాజానికి దిక్సూచిలా విద్యార్థులు ఎదగాలని రాఘవపూర్ కస్తూర్బా గాంధీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ బి. లక్ష్మి అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సివీ రామన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలు ఏర్పాటు చేశారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ నమూనాలను పరిశీలించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో బాబయి, జయంతి, పద్మజ, స్వప్న, తదితరులు ఉన్నారు. సిద్దిపేటలో శ్రీ చైతన్య శ్రీచక్ర భవనంలో జాతీయ సైన్స్ దినోత్సవం సిద్దిపేట మండల విద్యాధికారి ప్రారంభించారు. పాఠశాల విద్యార్థులు సైన్స్ డేలో అన్ని సబ్జెక్టుల నుంచి వివిధ నమూనాలు ప్రదర్శించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ సునయన బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, శ్రీకాంత్, అనిల్ తదితరులు ఉన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో సదుపాయాలు కల్పించాలి



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:**మండల కేంద్రం లోని, ప్రాథమిక పాఠశాలలో, మౌలిక సదుపాయాలు కల్పించాలని, విద్యార్థుల, తల్లిదండ్రుల కమిటీ అన్నారు. శుక్రవారం మండల కేంద్రం లోని, ఎంపీడీవో కార్యాలయంలో, ఎంపీడీవో జలంధర్ కు ఎంపిపిఎస్ కమిటీ సభ్యులు, వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, పాఠశాలలో విద్యార్థులు మౌలిక సదుపాయాలు లేక, ఇబ్బందులకు గురవుతున్నారని, బోరు మోటర్, వాటర్ స్టాంపు, మూత్రశాలలు, పునరుద్ధించాలని వారు కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో, ఏదునూరి వీరన్న, చెన్నూరి మల్లేశం, గట్ట గల్ల సురేష్, కే.పరుశరాములు, పుల్కరపు, యాకూబ్ మోత్కుపల్లి శేఖర్, రమేష్, యాకయ్య, పద్మ, తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని మంచుప్పుల గుడికుంట తండ గ్రామ మాజీ సర్పంచ్ బానోతు యాకూబ్ తండ్రి బాలు మృతిచెందడంతో పలువురు నాయకులు ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మంచుప్పుల గ్రామానికి బాలు వార్డు సభ్యునిగా ఎనలేని సేవ చేశాడన్నారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ అడ్డూరి మాధవరావు, మాజీ సర్పంచ్‌లు జరుపుల మోజీ బాలు నాయక్, లావుడియ శాంతి, దేవానాయక్, శ్రీనివాస్, మహేందర్, యాకూబ్, మాజీ ఎంపీటీసీ బానోతు చత్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపూడిలో కంఠ మహేశ్వరస్వామి ఉత్సవాలు

**ప్రజాపక్షం/మరిపెడ:** మరిపెడ మండలం గుండెపూడిలో గౌడ కుస్థుల ఆరాధ్య దైవమైన కంఠమామహేశ్వరస్వామి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు ప్రతి ఇంటి నుండి ఒకరు జలబిందెలను ఎత్తుకుని ప్రధాన వీధుల గుండా మేళతాళాలతో గౌడ కులస్థులు పెద్ద సంఖ్యలో ఊరేగింపులో కంఠమామహేశ్వర స్వామి ఆలయానికి చేరుకుని కంఠమహేశ్వర స్వామికి వనం ఎల్లమ్మ, వనం మైసమ్మలకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ కులస్థులు, పెద్దలు పాల్గొన్నారు.

# ఆదర్శలో ఆకట్టుకున్న సైన్స్ ఎక్స్‌పో



**ప్రజాపక్షం/కాటారం:** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఎక్స్ పో శుక్రవారం చూపరులను ఆకట్టుకుంది.జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదర్శ పాఠశాలలో ప్రఖ్యాత శాస్త్రజ్ఞుడు సివి రామన్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నూతన ఆవిశ్కరణలు,సైన్స్ ఎగ్జి.బిట్లు ,సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు విజ్ఞానాన్ని పెంచుకో,భవిశ్యత్తును తీర్చిదిద్దుకో,జాతీయ సైన్స్ దినోత్సవం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేసారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మెన్ కరుణాకర్ రావు మాట్లాడుతూవిద్యార్థి స్థాయి నుండి ప్రతి ఒక్కరూ శాస్త్రీయదృక్పథాన్ని అలవర్చుకోవాలని అన్నారు.శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని మంచి పనులకు ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కార్తీక్‌రావు,ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా పదవీ విరమణ మహోత్సవం



**ప్రజాపక్షం/మహాదేవపూర్:**జయశంకర్‌జిల్లా మహాదేవపూర్ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహించిన పూజారి సదయ్య పదవీ విరమణ మహోత్సవ కార్యక్రమాన్ని పాఠశాలల సముదాయం ప్రధానో పాధ్యాయుడు బండం రాజిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా తోటి ఉపాధ్యాయులు శాలువాలతో సత్కరించి పూలమాలల తో ఘనంగా సన్మానించారు.అనంతరం పిఆర్‌టియు తెలంగాణ జయశంకర్ జిల్లా అధ్యక్షుడు రాచర్ల శ్రీనివాస్,కార్యదర్శి పసుల శంకర్ ముఖ్య అతిథులుగా పాల్గొని శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూజారి సదయ్య ఉపాధ్యాయునిగా విధుల్లో చూపిన అంకితభావం ఉన్నతమైందని అన్నారు.ఉద్యోగంలో చేసిన సేవలు మరిచిపోలేనివని ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అన్నారు.సుదీర్ఘ ఉపాధ్యాయ సేవలో తానుచేసిన సేవా దృక్పథం,క్రమశిక్షణ విధానాన్ని విద్యార్థులకు వివరించడం నూతనంగా ఉద్యోగాల్లో చేరేవారికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిఆర్‌టియూ తెలంగాణ అధ్యక్ష కార్యదర్శులు ఎల్కటి శరత్, కురుసం అనీల్, తిరుపతి, రాజ్‌కుమార్, సునీత, రామ్మూర్తి, రశీదా బేగం,సర్వత్ సుల్తానా, గౌరవేణి, మల్లేశం, అన్వర్ అలి తదితరులు పాల్గొన్నారు.

# పైడాకుల అశోక్‌కు ఎంఎల్‌సి టికెట్ కేటాయించాలి

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :** ములుగు జిల్లా గోవిందరావుపేట మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బీసీ కోటాలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ కి ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా యూత్ నాయకులు మాట్లాడుతూ, బీసీల కోసం ఎంతో కష్టపడే వ్యక్తి అశోక్ అన్న వారు సామాజిక కార్యకర్త నుంచి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఎదిగిన వ్యక్తి అశోక్ ములుగు నియోజకవర్గంలో కులమతాలకు అతీతంగా అందరితో కలిసిపోయే వ్యక్తి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు కార్యకర్తలకు అండగా ఉన్న వారు మన అశోక్ అన్న, ములుగు నియోజకవర్గన్ని అభివృద్ధి క్రమంలో నడిపించే నాయకురాలు రాష్ట్ర మంత్రి సీతక్క అడుగుజాడల్లో నడుస్తూ కరోనా కష్టకాలంలో ప్రజల ఆరోగ్య పరిస్థితులు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారికీ అండగా నిలపడి వారికి నిత్యవసర వస్తువులు అందిస్తు,ప్రజలను కార్యకర్తలను కంటికి రెప్పల కాపుడుకుంటూ వస్తున్న వ్యక్తి మన అశోక్ వారికి బీసీ కోటాలో ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని అధిష్టానాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, గొంధి కిరణ్, మండల యూత్ ఉపాధ్యక్షులు కోరం రామ్మోహన్, మండల యూత్ కాంగ్రెస్ వార్కింగ్ ప్రెసిడెంట్ జక్కు రణదీప్ గౌడ్, పస్ర గ్రామ యూత్ అధ్యక్షులు కొల్లు శ్రీనివాస్ రెడ్డి, యువజన నాయకులు జాక్కి వికాస్ రాజ్, గుండే రమేష్, మణి చందు, మాజీ వర్డ్ మెంబర్ చెరుకు సురేష్ తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన, హెడ్ కానిస్టేబుల్ గుండు నాగభూషణంను ఎస్పీ శాలువా, పులమాలలతో ఘనంగా సత్కరించి, ఆయన సతీమణి పద్మకు గృహోపకరణాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ, ఎన్నో రకాల త్యాగాలతో పాటు, కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని పేర్కొన్నారు. సుమారు 40 సంవత్సరాల పాటు సర్వీస్ పూర్తి చేసిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ, వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా, వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.రిజర్వు ఇన్స్పెక్టర్ లు నగేష్, కిరణ్, శ్రీకాంత్, రత్నం, పోలీసు అధికారుల సంఘం నేత యాది రెడ్డి, పదవి విరమణ పొందిన నాగ భూషణం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారినా.. పశువులకు అందని మందులు

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :** జిల్లాలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన రైతు గుర్రం వెంకటస్వామి అనే రైతుని దుక్కుటేద్దు కు మేత మేస్త లేదని త్రాగునీరు తాగుతాలేదని దుక్కుటద్దును పట్టుకొని వెటర్నరీ హాస్పిటల్ కు రావడం వల్ల ఎలాంటి లాభం లేదని రాగానే వెటర్నరీ హాస్పిటల్ లో మందులు లేవని ముందుగానే డాక్టర్లు చెబుతున్నారు. రైతు మెడికల్ షాపు నుండి ప్రైవేట్ గా కొనుక్కొని రావడం జరుగుతుందని రైతు ఆవేదన చెబుతున్నాడు. ప్రభుత్వాలు మారినా గాని వెటర్నరీ హాస్పిటల్ లో మందులు లేవని ఇలా అయితే రైతులు దుక్కుడెదను అమ్ముకోవాల్సిందేనని, రైతు ఆవేదన చేస్తున్నాడు. ములుగు జిల్లాలో కూడా ఇదే తంతు జరుగుతుందని సమాచారం రైతు దిక్కునందుకు ఇబ్బంది ఉందని, ఫోన్ ద్వారా 1962 కు డయల్ చేస్తే అందులో ఉన్న వారు కూడా ఎలాంటి మందులు లేవని చెపుతున్నారు. రైతు దుక్కితే బాధ చూడలేక వాహనానికి అడ్డం తిరిగి సమస్యను అడుగుతుండగా వాహనంలో ఉన్న సిబ్బంది మాకు కూడా నాలుగైదు నెలల నుండి జీతాలు రావడం లేదని మేమేం చేయాలని వారు అంటున్నారు. రైతు మా దుక్కుటేట్లు ఇబ్బందులకు గురవుతున్నాయని చెబుతుండగా మాకు మందులు కూడా రావడం లేదని రైతుతో వారు చెబుతున్నారు. ఇలా అయితే ఎలా అని రైతు అంటున్నాడు. ప్రభుత్వాలు మారినప్పటికీ కూడా వెటర్నరీ హాస్పిటల్ లో మందులు ఉన్నాయా రైతులను రాజులు చేసేది ఎప్పుడు అని రైతు ఆవేదన చేరుతున్నాడు. ఇప్పటికైనా వెటర్నరీ హాస్పిటల్ లో 1962 వాహనంలో కూడా మందులు ఉండేలా చూసి రైతుల దుక్కితేను ఆదుకోవాలనిఆదుకోవాలని రైతులు అంటున్నారు.

## రెడీమేడ్ వ్యవస్థతో ఇబ్బందులు పడుతున్న దర్జీలు

**ప్రజాపక్షం/మహబూబాబాద్:** రెడీమేడ్ వ్యవస్థతో మేరు కులస్తుల దర్జీల పనులు కుంటుపడి వారి జీవన వ్యవస్థ కుప్పకూలుతోందని మేరిసంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు సోమ కోటేశ్వరావు, అడగ మల్లికార్జున్ అవేదన వ్యక్తం చేశారు. గురువారం టైలర్స్ డే పురస్కరించుకుని మేరిసంఘం ఆధ్వర్యంలో కుట్టుమిషన్ రూపకర్త విలియం హోప్స్ చిత్రపటానికి పూలమాల వేసినివాళులర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దర్జీ పనులు లేక దానిపై ఆధారపడ్డ మేరి కులస్థులు ఆర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నారని వీరిని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని వారు కోరారు. మహబూబాబాద్ పట్టణంలో సీనియర్ ట్రైలర్స్ రామగిరి అశోక్, వెన్ను వెంకటేశ్వర్లును ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు తాళ్ళ రమేష్, కార్యదర్శి వెన్ను ప్రవీణ్, కోశాధికారి సోమ అశోక్, నాయకులు సింగు రమేష్, వెన్ను సమ్మయ్య, నోముల సర్వేవ్వరావు, పెండ్యాల వేణు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వాసవిక్లబ్ కపుల్స్ ఆధ్వర్యంలో వాటర్‌ప్లాంగ్ బహూకరణ

**ప్రజాపక్షం/మహబూబాబాద్ ప్రతినిధి:** వాసవిక్లబ్ కపుల్స్ సేవా కార్యక్రమంలో భాగంగా మహబూబాబాద్ జిల్లాకురవి దేవస్థానం దగ్గరలో ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో సుమారు రూ.45వేలతో శాశ్వత మంచినీటి వాటర్ ప్లాంట్‌ను వాసవిక్లబ్ కపుల్స్ అధ్యక్షుడు నాళ్ళ వేణుగోపాల్ అధ్యక్షతన ఏర్పాటుచేశారు. ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ సినియర్ వైస్‌ప్రెసిడెంట్ మాలె యోగేశ్వరరావు ముఖ్య అతిథిగా ప్రారంభించారు. సెక్రటరి జంగాల విజయ్, ట్రెజరర్ వనమాల సురేష్, సీనియర్ కోఆర్డినేటర్ వల్లాల రమేష్, వాసవిక్లబ్ సభ్యులు ఈగ శ్రీనివాస్,వల్లబోతుల లక్ష్మి నారాయణ, జంగాల సదాశివుడు, తల్లాడఅంబరీష, తల్లాడ విజయ్ శ్రీరంగం, నవీన్, శ్రీనివాసరావు, మాలె నవీన్, వేమిశెటటి ఏకాంబరం, జంగాల నరసింహారావు అన్నదాన కమిటి బాధ్యులు నోముల అశోక్, తల్లాడ సంతోష్, ప్రతాపని పాండురంగయ్య పాల్గొన్నారు.

## బిసి కోటాలో అశోక్‌కు ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలి

### జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు

**ప్రజాపక్షం/మంగపేట :** హైదరాబాద్ గాంధీ భవన్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో సోషల్ మీడియా బృందం తరుపున ములుగు నియోజకవర్గ మీడియా ఇంచార్జి కర్రీ నాగేంద్రబాబు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ పటేల్ కుటుంబం గత 70 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం అహర్నిశలుగా కృషి చేస్తూన్నందున బీసీ కోటాలో ఎమ్మెల్సీ టికెట్ ములుగు జిల్లా కు కేటాయించాలని ప్రస్తావించి కోరడం అయినది సానుకూలంగా స్పందించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రానున్న రోజుల్లో ఎమ్మెల్యేల కోటాలో ప్రస్తుత ఎమ్మెల్యేల సంఖ్య ఆధారంగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఒక స్థానం ఇవ్వాలి అదే విధంగా 1952 నుండి ములుగు నియోజకవర్గం నుండి ఎన్నడూ ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వలేదు కనుక ఈసారి బీసీల కోసం ఏంతో కష్టపడే వ్యక్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ కి ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలని, సామాజిక కార్యకర్త స్థాయి నుంచి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా ఎదిగిన బీసీ బిడ్డ అశోక్ అని అన్నారు. ములుగు నియోజకవర్గ స్థానంలో కులమతాలకు అతీతంగా అందరితో చిన్న పెద్ద సీనియర్ జూనియర్ అనే తేడా లేకుండా కాంగ్రెస్ పార్టీ అంటే ఒక కుటుంబం అని చాటి చెప్తూ కలిసిపోయే వ్యక్తి అన్నారు. ప్రతి రోజు ప్రజలకోసం పరితపించే గొప్ప వ్యక్తి అన్నారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అడుగుజాడల్లో నడుస్తూ కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేస్తూ ఏ బాధ్యత అప్పజెప్పిన దృఢ సంకల్పం తో విజయం సాధించిన ఘనత ఆయనది. అలాగే ఎందరో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ అండగా నిలుస్తున్నాడని పైడాకుల అశోక కి బీసీ కోటలో ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలని సోషల్ మీడియా తరుపునకోరుతున్నామనినాగేంద్రబాబు తెలిపారు. నియోజక వర్గ కో కోఆర్డినేటర్ ఉబ్బని శ్రీహరి, జిల్లా కో కోఆర్డినేటర్ సునార్కని సాంబ శివారావు, సోషల్ మీడియా మండలాల కో ఆర్డినేటర్ ఇంచార్జి లు పల్నాటి సంతోష్, సోదారి హరీష్, గందెర్ల నర్సింహారావు, గజ్జెల రాజశేఖర్, సంగి సందీప్, కారం రాజేందర్, జానపట్ల రాజ్ కుమార్, దూడపాటి అరవింద్, చెన్నం మోహన్ రావు, చెన్నం శరత్ బాబు, శిరిగిరి సురేష్, గుండాగాని శ్రీధర్ పాల్గొన్నారు.

# మూడు రోజులుగా శివనామస్మరణతో మారుమోగిన రామప్ప

**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :** సుప్రసిద్ధిగాంచిన రామప్ప దేవాలయం లో శివరాత్రి ఉత్సవాల సందర్భంగా మూడు రోజులుగా శివనామస్మరణతో మారుమోగిన రామప్ప దేవాలయం రాష్ట్ర నలుమూలల నుండి అనేక సంఖ్యలో భక్తులు వచ్చి శివపార్వతుల కళ్యాణం చూసి అలాగే అగ్నిగుండాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామప్ప గుడిలో అర్చకులు దాదాపు 15 మంది ఉండగా వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు చేయాలని, రామలింగేశ్వర స్వామిని దర్శించుకునే వారికి అన్ని సౌకర్యాలు ఉండే విధంగా పూజారులను సిబ్బందిని ఏర్పాటు చేశారు.



### శివపార్వతుల కళ్యాణం

రాష్ట్ర నలుమూల నుండి వచ్చిన భక్తులు మూడు రోజులుగా రామప్ప దేవాలయంలో ఉండి శివపార్వతుల కళ్యాణం చూసి తిలకించారు. అలాగే రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి తిరుగు ప్రయాణంలో రామప్ప సరస్సుకు చేరుకొని సరస్సులో పుణ్య స్థానాలు చేసి భక్తులు తెలుగు ప్రయాణం చేశారు.

### ప్రశాంతంగా శివరాత్రి ఉత్సవాలు

మూడు రోజులుగా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయని వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేదని ఈవో శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన భక్తులకు అన్ని ఏర్పాట్లు చేయడం వల్ల అలాగే పోలీస్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది వైద్యులు ఉచిత త్రాగునీరు అన్ని శాఖల అధికారులు ఉండడం వల్ల రామప్పలో శివరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా మూశాయని వారన్నారు.

### రామప్పలో ప్రత్యేక భారీ బందోబస్తు ఎస్పీ డాక్టర్ శబరీష్

సుప్రసిద్ధిగాంచిన రామప్ప దేవాలయానికి శివరాత్రి ఉత్సవాల సందర్భంగా మూడు రోజులుగా అనేక సంఖ్యలో భక్తులు వచ్చి శివపార్వతుల కళ్యాణం చూసి రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ఆదేశాల మేరకు డిఎస్పి రవీందర్ అధ్యక్షతన భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు రక్షణ భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని విధాలుగా రక్షణతో చూశారు అని భక్తులు అన్నారు.

### నిరంతరంగా రామప్పలో కరెంటు

శివరాత్రి ఉత్సవాలు మూడు రోజులుగా వైభవంగా జరిగాయి అందుకు రాత్రి వేళలో కరెంటు పోకుండా చూసేందుకు వెంకటాపూర్ ఏఈ రమేష్ ఆధ్వర్యంలో 24 గంటలు పోకుండా మూడు రోజులుగా నిరంతరం కరెంటు ఇవ్వడం జరిగిందని వారు అన్నారు.

### అన్ని విధాలుగా ఆదుకున్నాం.. తహసీల్దార్ గిరిబాబు

మూడు రోజులుగా జరిగిన శివరాత్రి ఉత్సవాల్లో అనేక సంఖ్యలో అధికారులు మంత్రులు విఐపి లు వచ్చిన వారందరికీ రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించి పంపించడం

# విద్యార్థులు కష్టపడి ఉన్నత స్థానాలలో ఉండాలి

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ రాజమౌళి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత స్థానాలలో ఉండాలని, కష్టపడి చదివి చదివిన స్కూలుకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరును తీసుకురావాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ రాజమౌళి అన్నారు. శుక్రవారం సెవెన్ రా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెంబర్తి గ్రామంలోజి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణి చేశారు.ముఖ్య అతిథులుగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ రాజమౌళి, ఫౌండేషన్ చైర్మన్ తిప్పారపు కీర్తి కుమార్, తెలంగాణ ఉద్యమ నాయకులు అందె రవి, సీనియర్ జర్నలిస్ట్ మనోహర్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడారు.ఉపాధ్యాయులు, ఎంఆర్పీఎస్నాయకులు భాస్కర్ పాల్గొన్నారు.

# చల్లగరిగ గ్రామ అధ్యక్షునిగా సిద్దోజు శ్రీనివాస్‌చారి

**ప్రజాపక్షం/చిట్యాల:** మండలంలోని చల్లగరిగ గ్రామ శ్రీ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మల సంఘం గ్రామ అధ్యక్షునిగా సిద్దోజు శ్రీనివాస చారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సంఘం మండల అధ్యక్షుడు మొగులోజు భగవత్ చారి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శృంగారపు రంగాచారి ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) ల చల్లగరిగ గ్రామ అధ్యక్షుడు సిద్దోజు శ్రీనివాస్ చారి, ఉపాధ్యక్షుడు సిద్దోదు షణ్ముఖ చారి, ప్రధాన కార్యదర్శి సిద్దొజుమురళి, సహాయ కార్యదర్శి పోతుగంటి సుధాకర్, కోశాధికారి సిద్దోజ్ వీరాచారి, గౌరవ అధ్యక్షుడు కందుకూరి కృష్ణమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెలకంటి నరేష్, సలహాదారులు సిద్దోజు బ్రహ్మాచారి, పోతుగంటి ఆనంద చారి, సిద్దోజు రాంబ్రాహ్మాచారి, పోతుగంటి వెంకన్న, తంగేళ్లపల్లి రవీంద్ర చారి లను ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు.మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రమౌళి, ముల్కోదు రమేష్ చారి, సహాయ కార్యదర్శి మొగులూరు అశోక్, ముఖ్య సలహాదారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన కార్మికులకు సన్మానం



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి**

భూపాలపల్లి ఏరియా కేటీకే ఓసి 3 యూజీ లో గత 45 సంవత్సరా లుగా సింగరేణి ఉద్యోగంలో పనిచేసే శుక్రవారం పదవి విరమణ పొందిన టి భాస్కర్, హాలర్ ఆపరేటర్ ఎండి యూసుఫ్, లను సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ విజేందర్, ఫిట్ సెక్రటరీ ఎల్ శంకర్ లు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ జగత్ రావు, సలహాదారు శ్రీనివాస్, వర్క్ మేన్ ఇన్స్పెక్టర్ అజయ్ కుమార్, హరీష్, రాజు నాయక్, టెంపుల్ కమిటీ చైర్మన్ జనగా రావు శంకర్, టింబర్ మెన్ లింగయ్య, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

### కెటికె5లో పదవీ విరమణ పొందిన కార్మికునికి సన్మానం

కేటి కే5 ఇంక్లైన్ గని ఆవరణంలో తుమ్మ టి రఘోత్తం రెడ్డి ఫ్యాన్ ఆపరేటర్ గా పనిచేస్తూ సింగరేణిలో 61 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకుని శుక్రవారం పదవి విరమణ పొందుతున్న ఆయనకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి ఘనంగా శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి ఎండి ఆసిఫ్ పాషా మాట్లాడుతూ, వారి శేష జీవితం సుఖశాంతులతో గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ సత్తి, యు.కుమారస్వామి, కే.తిరుపతిరెడ్డి, టి.రమేష్, బి.శ్రీనివాస్, ఎండి.హసన్, ఎండి.సర్వర్ మియా, పి.శ్రీనివాస్, జగన్, రాజేష్, దినేష్, అంజి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమం పట్టని రేవంత్ సర్కార్

**ప్రజాపక్షం/ నర్సంపేట :** తెలంగాణలో ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎంసిపిఐ( యు )డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో తహసీల్దా కార్యాలయాల ఎదుట ఆందోళనలో భాగంగా శుక్రవారం నర్సంపేట తహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన నిర్వహించి స్థానిక తహసీల్దార్ రాజేష్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా పూర్తిగా అమలు కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం, రాష్ట్రంపై చూపిన బడ్జెట్లో వివక్షపై అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష కమిటీ ఏర్పాటు చేసి ఢిల్లీకి తీసుకువెళ్లాలని డిమాండ్ చేశారు. మిర్చి రైతులకు గిట్టుబాటు ధర లేక అనేక సమస్యలతో సతమతమవుతున్నారన్నారు. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి ప్రభు త్వం ప్రజా సమస్యలపై దృష్టి సారించి ప్రజలను గట్టెక్కించాలని కోరారు. డివిజన్ నాయకుడు కలకోట్ల యాదగిరి, గుర్రం రవి, గొర్రె సామ్యెల్ , పెండ్యాల యాకయ్య తదితరులు పాల్గొన్నారు .



# మానవాళి మనుగడకు మూలం సైన్స్

**ప్రజాపక్షం/ నర్సంపేట:** మానవాళి మనుగడకు మూలం సైన్స్ అని శ్రీ గురుకుల ఫౌండర్ మోతె సమ్మిరెడ్డి అన్నారు. నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా మహేశ్వరం శ్రీ గురుకుల ఫౌండర్ మోతె సమ్మిరెడ్డి పాల్గొని మానవ జీవన మనుగడకు సైన్స్ తప్పనిసరి అవసరమని ఈ ప్రపంచాన్ని శాసిస్తున్నది, నడిపిస్తున్నది సైన్స్ అని అన్నారు. విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, డిక్షనరీలు బహుమతిగా అందజేసి, విద్యార్థులు అనేక ఆవిష్కరణలు జరపాలని, బాగా కష్టపడి చదవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు స్వరూప, అర్జున్ సాగర్, వేణు బాబు, శ్రీలత, రాజేశ్వరి, రమేష్, రేఖ, శ్రీలత, కరుణాకర్ విద్యార్థులు పాల్గొన్నారు

# విజ్ఞానశాస్త్ర విషయాలపై ఆసక్తి



**ప్రజాపక్షం/ నర్సంపేట:** భౌతిక, విజ్ఞాన శాస్త్ర, విశాల పట్ల విద్యార్థులు ఆసక్తిని కరపరచాలని మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మోహన్ దాస్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లం నవీన్‌లు అన్నారు. శుక్రవారం నేషనల్ సైన్స్ డే సందర్భంగా నర్సంపేట పట్టణంలోని శ్రీ అభ్యాస్ స్కూల్ నందు స్కూల్ కరస్పాండెంట్ చైర్మన్ నరహరి స్వాతి రాజేందర్ రెడ్డి ల అధ్యక్షతన స్కూల్ ఇన్‌చార్జి మాధవి, సైన్స్ టీచర్స్ తేజస్విని, సుమాల ఆధ్వర్యంలో విద్యార్థులచే భౌతిక శాస్త్ర, విజ్ఞాన శాస్త్ర విషయాలపై ప్రదర్శనలు చేపిస్తూ నేషనల్ సైన్స్ డే ను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన నర్సంపేట మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ దాస్, నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటనామాస్) ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ డే పరికరాలను, పరిశోధనలను వీక్షిస్తూ విద్యార్థులను ప్రోత్సహించారు.వారు మాట్లాడుతూ భౌతిక, విజ్ఞాన శాస్త్ర పరిశోధనల పట్ల సివి రామన్ అమితమైన ఆసక్తిని కనపరిచారని వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకెళ్లాలని సూచించారు. అనంతరం స్కూల్ చైర్మన్ నరహరి స్వాతి రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ ను కనుగొన్న సందర్భాన్ని పురస్కరించుకొనినేషనల్ సైన్స్ డే గా జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులలో అతని స్ఫూర్తిని నింపుతూ ఆయన పేరు మీద టాలెంట్ టెస్టులు, సైన్స్‌కు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. స్కూల్ ఇన్చార్జి మాధవి, సైన్స్ టీచర్లు తేజస్విని, సుమాలు, కే ఎస్ ఆర్ స్కూల్ ప్రిన్సిపల్ రాకేష్, ఉపాధ్యాయులు రఘు, రాజేందర్, సునీత, రేణుక, దివ్య, లావణ్య, స్రవంతి, రియాజ్, శ్రావణి, పద్మ, శోభ,పీడీ లు అశోక్, నవీన్, నరసింహారెడ్డి, తదితరులున్నారు.

# మదర్స్ ల్యాండ్‌లో సంబరాలు



**ప్రజాపక్షం/ నర్సంపేట:** నర్సంపేట పట్టణంలోని మదర్స్ ల్యాండ్ హైస్కూల్లో సైన్స్ డే సందర్భంగా వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ , సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ పాసికంటి రమేష్, ప్రిన్సిపాల్ నవిత ఆధ్వర్యంలో సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ఎగ్జిబిట్స్ ని తిలకించారు. విద్యార్థులకు ఉపయోగపడే విధంగా వ్యాసరచన పోటీలు, ఉపన్యాస పోటీలు, క్విజ్ పోటీలను నిర్వహించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భవానీ సహిత గణపేశ్వరుడి గ్రామోత్సవం

**ప్రజాపక్షం/గణపురం:** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళలో శివ కళ్యాణ మహోత్సవం అనంతరం శుక్రవారం సాయంత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరుని గ్రామోత్సవం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మహిళల కోలాటాల మధ్య ఊరేగింపు నేత్రపర్వంగా కొనసాగింది. ఊరేగింపు మండల కేంద్రంలోని పురవీధుల్లో కొనసాగింది ఈ సందర్భంగా భక్తులు శ్రీ భవాని సహిత గణపేశ్వరుడిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఊరేగింపు సందర్భంగా భక్తులకు ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు, విజయ్ కుమార్ ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## కుట్టు మిషన్ సృష్టికర్తకు ఘన నివాళి

**ప్రజాపక్షం/నెక్కొండ:** ఫిబ్రవరి 28 టైలర్స్ డే పురస్కరించుకొని వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో మెరు సంఘ వరంగల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కుట్టుమిషన్ సృష్టికర్త ఎలియాస్ హంవె చిత్రపటానికి మెరు కులస్తులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెండ్యాల హరిప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మెరు సంఘాలకు ప్రతి కుటుంబానికి ఉచిత కరెంటు ఇవ్వాలని దీంతో వారు ఉచితంగా కరెంటు ద్వారా మిషన్ కుట్టుకొని జీవిస్తారని ఆయన అన్నారు. అలాగే కుట్టుమిషన్ సృష్టికర్త ఎలియాస్ హంవె వల్ల నేడు దేశంలో, ప్రపంచ వ్యాప్తంగా, మెరు కుల వృత్తిని నమ్ముకొని లక్షలాది కుటుంబాలు జీవిస్తున్నాయని, ఈ సందర్భంగా ఆయన కుట్టు మిషన్ సృష్టికర్తకు నివాళులర్పించారు. అనంతరం జండా ఆవిష్కరించి ఆయన చిత్రపటానికి మెరు కులస్తులు నివాళులు అర్పించారు.కార్యక్రమంలో మెరు సంఘ మండల అధ్యక్షుడు పెండ్యాల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు కొత్తకొండ విద్యాసాగర్, రామగిరి సతీష్ కోశాధికారి గట్ల వరుణ్ సంఘ నాయకుడు కీర్తి ఉప్పలయ్య పోలిశెట్టి సత్యం కీర్తి కుమార్ పెండ్యాల రాజు కీర్తి, శ్రీనివాస్ కీర్తి, సురేష్ మోహన్, రాజేష్, ఎస్కే యాకూబ్ తేజ బాత్ రమేష్, కొత్తకొండ గణేష్, కీర్తి సురేష్, కీర్తి శ్రీను, సంఘం వెంకటేశ్వర్లు, రామగిరి సతీష్, రామగిరి లక్ష్మయ్య, కొత్తకొండ సాగర్, కీర్తి రామ్మోహన్ ,వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ పరీక్షలకు ఏర్పాట్లు

**ప్రజాపక్షం/ హనుమకొండ ప్రతినిధి :** మార్చి 21 నుండి ప్రారంభమవుతున్న పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లను చేస్తున్నట్లు హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణ, ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. అదనపు జిల్లా కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో మొత్తం 12010 మంది విద్యార్థులు పదో తరగతివార్షికపరీక్షలు రాయనున్నారని అన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** రాష్ట్రంలో ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎంసిపి ఐ(యు) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గడ్డం నాగార్జున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం హనుమకొండ తాసిల్దార్ కార్యాలయంలోని నయాబ్ తాసిల్దార్ రంజిత్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా గడ్డం నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలల కావస్తుందని ఈ 15 నెలల కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఢిల్లీకి వెళ్లి రావడం తప్ప రాష్ట్ర అభివృద్ధి కోసం చేసిన ఎన్నికల వాగ్దానాల అమలు కోసం చిత్తశుద్ధితో కృషి చేయడం లేదని దీనిని ఆసరాగా తీసుకొని కార్పొరేట్ శక్తుల కొమ్ము కాసే ఫాసిస్టు బిజెపి, అవినీతి నియంతృత్వ బిఆర్ఎస్ పార్టీలు తెలంగాణ సమాజాన్ని మరోసారి మోసం చేయుటకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ యొక్క వైఫల్యాలను వాడుకుంటున్నాయని ఇది రాష్ట్ర భవిష్యత్తుకు ఏమాత్రం మంచిది కాదని తక్షణమే రాష్ట్ర ప్రజలు ఎన్నో ఆశలు ఆకాంక్షలతో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేసి అధికారం కట్టబెడితే కాంగ్రెస్ పాలకులు ప్రజలు ఇచ్చిన సదవకాశాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఇది ఏ మాత్రం క్షమాహారం కాదని ఎంసిపిఐ (యు) హెచ్చరిస్తున్నది. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములు రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూకబ్జాదారులు ఆక్రమిస్తున్నారని పేద రైతుల పంట పొలాలను ఈ ప్రభుత్వం పరిశ్రమల స్థాపన పేరుతో కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టడానికి ఉవ్విళ్ళూరుతున్న విధానం ప్రైవేటీకరణకు కార్పొరేట్ విధానానికి ఎర్ర తివాచి పరిచిన నాతో తెలుగుదేశం టిఆర్ఎస్ పార్టీలు ప్రజలు తిరస్కరించిన విషయం కానీ గత కాంగ్రెస్ పాలనను ప్రజలు వ్యతిరేకించిన విషయం కానీ నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం గమనించకపోతే తెలంగాణ సమాజం క్షమించదని హెచ్చరించారు. ఓట్ల కోసం చేసిన ఆరు గ్యారెంటీల హామీలను తక్షణమే అమలు చేయాలని, విద్యా వైద్యం ఉపాధి మహిళా రంగాలకు రానున్న బడ్జెట్లో 40% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలు ఏళ్ల తరబడి నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న ప్రభుత్వ భూములకు ఇండ్ల పట్టాలి ఇచ్చి ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకాన్ని వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ విద్యా కార్పొరేట్ వైద్యాన్ని రద్దు చేయాలని ప్రవేటు విద్యా వైద్యాన్ని ప్రోత్సహించే విధంగా బడ్జెట్ను రూపొందించాలని డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టపడి పంట పండించిన మిర్చి పసుపు రైతులను ఈ ప్రభుత్వం ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని పంటలకు మద్దతు ఇచ్చే విధంగా బోనస్ ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినారు. చట్టసభల్లో బీసీ జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కల్పించే విధంగా రానున్న శాసనసభలో తీర్మానించి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని స్థానిక ఎన్నికల్లో బీసీ జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని మహిళా రిజర్వేషన్ కూడా 50 శాతం పెంచాలని డిమాండ్ చేశారు అదేవిధంగా రాష్ట్రంలో ఉన్నటువంటి పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మండల సభ్యులు సురేష్, రవి, సిద్దు, లత పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడిపై చర్యలు తీసుకోవాలి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** మున్సిఫ్ దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్, జనగామ ప్రెస్ క్లబ్ మాజీ ఉపాధ్యక్షుడు మహ్మద్ అబిద్ పైసల్ ఖురేషిని దుర్భాషలాడిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహ్మద్ అజార్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని జనగామ జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం జర్నలిస్టలతో కలిసి బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ జర్నలిస్టులపై తరచు జరుగుతున్న దాడులు, వేధింపులను అడ్డుకునేందుకు ప్రభుత్వం జర్నలిస్ట్ రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. బెదిరింపులకు పాల్పడిన అజార్‌పై కఠిన చర్యలు తీసుకుని మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు జాల రమేష్, ఎస్ బిక్షపతి, ఉప్పలంచి నరేందర్, బొమ్మగాని శ్రీకాంత్ గౌడ్, చీల కిరణ్‌కుమార్, జమాల్ షరీఫ్, ఉపేందర్, ఎజాజ్, తిప్పారపు ఉపేందర్, గుడికందుల కృష్ణ, గన్ను కార్తిక్, ఓంకార్, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తులో భావితరాలకు ఆదర్శం కావాలి



**ప్రజాపక్షం/చిట్యాల:** విద్యార్థులు భవిష్యత్తులో భావితరాలకు అన్ని రంగాలలో ఆదర్శంగా నిలవాలని,కన్న తల్లిదండ్రులకు విద్యాబోధనలు అందించిన గురువుల మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని స్థానిక ఎస్సై గన్నమనేని శ్రావణ్ కుమార్ అన్నారు. చిట్యాల మండల కేంద్రంలోని కాకతీయ స్కూల్లో శుక్రవారం కరస్పాండెంట్ ఎండి రాజ్ మహమ్మద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైంటిస్ట్ సివి రామన్ జ్ఞాపకార్థం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు స్వయంగా తయారుచేసిన వైజ్ఞానిక ప్రదర్శనాలను తిలకించేందుకు ముఖ్య అతిథులుగా ఎస్సై శ్రావణ్ కుమార్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ మేనేజర్ అంకిత వర్మ హాజరై ఎగ్జిట్ ప్రదర్శనాలను రిబ్బని కట్ చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన పలు సైన్స్ కు సంబంధించిన ప్రదర్శనలను కనులారా తిలకించి పాఠశాల కరస్పాండెంట్ ఎండి రాజ్ మహమ్మద్ ను, ఉపాధ్యాయ బృందాన్ని, విద్యార్థులను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ, విద్యార్థులు పాఠశాల జీవితమునుండే మంచిని అలవర్చుకోవాలని విద్య తది తర రంగాలలో మంచి గుర్తింపును పొందే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఇందులో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులతో పాటు గుర్తింపు సర్టిఫికెట్స్ ను వారు అందజేశారు.

**చిట్యాల పాఠశాలలో ఎంఈఓ కోడెపాక రఘుపతి** మోడల్ స్కూల్లో ఇంచార్జి ప్రిన్సిపాల్ నీలం రవీందర్ లు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైంటిస్టు సివి రామన్ జ్ఞాపకాలను గుర్తు చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు సాంబరాజు ఎంపిక

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** మండలంలోని కోణాయిచలం గ్రామానికి చెందిన చంద సాంబరాజు జాతీయ స్థాయి సీనియర్ లెవల్ షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైనట్లు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి సీనియర్ షూటింగ్ బాల్ పోటీలలో సాంబరాజు ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడన్నారు. మార్చి 1వ తేదీ నుంచి నల్గొండ జిల్లాల్లో జరుగనున్న జాతీయ స్థాయి పోటీలలో సాంబరాజు పాల్గొనన్నట్లు తెలిపారు. కాగా సాంబరాజును జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ చైర్మన్ ఇనుగాల యుగేంద‌ర్‌రెడ్డి, అధ్యక్షుడు మంద రమేష్, ఉపాధ్యక్షుడు బొజ్జపల్లి సుభాష్, పీఈటీలు దిలీప్, రాజు, అనిత, గ్రామస్థులు అభినందించారు.

## విద్యుత్ స్తంభాలను తొలగించాకే..

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** విద్యుత్ స్తంబాలను తొలగించిన తర్వాతే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని సీపీఎం పార్టి గ్రామకార్యదర్శి వడ్లకొండ సుధాకర్ అన్నారు. శుక్రవారం మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో సీపీఎం పార్టి ఆధ్వర్యంలో రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంబాలను తొలగించాలంటూ గ్రామంలో సంతకాల సేకరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డుపై ఉన్న కరెంటు స్తంబాలను తొలగించి రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికార పార్టి నాయకులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించే విధంగా చూడాలన్నారు. లేదంటే పార్టి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గ్రామస్థులను సమీకరించి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు చిలువేరి మల్లేష్, నక్క యాకయ్య, ముక్కెర రాజు, వేల్పుల రాములు, పులిగిల్ల నాగరాజు, చిలువేరి ఎల్లయ్య, వడ్లకొండ రాజు, వేల్పుల పెద్ద రాములు, కొంతం అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు శరీర దృఢత్వానికి దోహదం



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** క్రీడలు ఆడడం వలన శరీర దృఢత్వానికి తోడుపడుతాయని, ప్యాట రవి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కుంటి రామచందర్, ఆధ్వర్యంలో, యువతకు, ప్యాట రవి, షటిల్ బ్యాట్మెంటన్ కిట్టును వారికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, యువత చెడువాటు అలవాట్లకు, బానిస కాకుండా, క్రీడలపై శ్రద్ధ చూపినట్లయితే, శరీరకంగా ఆరోగ్యంగా ఉంటారని వారు అన్నారు. గ్రామంలోని ప్రతి యువకులు గ్రామ అభివృద్ధి కొరకై ప్రతి ఒక్కరు ముందుకు రావాలని వారు కోరారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాగల్ల ఉపేందర్, చెన్నూరి మల్లేశం, ఏది నూరి నాగరాజు, అనిల్, బర్రె మల్లేష్, జి.అనిల్, ప్రవీణ్, ఆర్.నరేష్, తిరుమల్లయ్య, యాకయ్య, పక్కీరయ్య, వంశీ, జి.యాకయ్య, సత్యనారాయణ, ఐలయ్య,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడిపై చర్యలేవి?

**ప్రజాపక్షం/జనగామప్రతినిధి:** మున్సిఫ్ దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్, జనగామ ప్రెస్ క్లబ్ మాజీ ఉపాధ్యక్షుడు మహ్మద్ అబిద్ పైసల్ ఖురేషిని దుర్భాషలాడిన కాంగ్రెస్ పార్టి నాయకుడు మహ్మద్ అజార్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని జనగామ జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం జర్నలిస్టలతో కలిసి బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.పలువురు జర్నలిస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ జర్నలిస్టులపై తరచు జరుగుతున్న దాడులు, వేధింపులను అడ్డుకునేందుకు ప్రభుత్వం జర్నలిస్ట్ రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. బెదిరింపులకు పాల్పడిన అజార్‌పై చర్యలు తీసుకుని పునరావృతం కాకుండా చూడాలని కోరారు.జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు జాల రమేష్, ఎస్ బిక్షపతి, ఉప్పలంచి నరేందర్, బొమ్మగాని శ్రీకాంత్‌గౌడ్, చీల కిరణ్‌కుమార్, జమాల్ షరీఫ్, ఉపేందర్, ఎజాజ్, తిప్పారపు ఉపేందర్, గుడికందుల కృష్ణ, గన్ను కార్తిక్, ఓంకార్, క్రాంతిపాల్గొన్నారు.

## తెలంగాణలో రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

**ప్రజాపక్షం/మంగపేట :** మంగపేట మండలంలో తిమ్మంపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నెరవేర్చని హామీలను ఎండగడుతూ ప్రజలకు దగ్గరగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఉండాలని అన్నారు. కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని తెలిపారు. పదేళ్ళ కాలంలో ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో అభివృద్ధి ఫలాలు సంక్షేమ పథకాలు అందాయని అన్నారు. మోసపూరిత 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం దగా చేస్తుందని అన్నారు. వృద్ధులకు, వికలాంగులకు 4వేల రూపాయిలు, 6వేల రూపాయిలు ఇస్తామని చెప్పి మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా రేషన్ కార్డ్స్ ఏటుపోయే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ కాలయాపన చేస్తుంది అని అన్నారు. పాక్స్ చైర్మన్ తోట రమేష్, కాకులమర్రి ప్రదీప్ రావు, తాటి కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి రాజు యాదవ్, పాక్స్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, కొమరం ధనలక్ష్మి, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి బడిశా నాగా రమేష్, చిట్టీమల్ల సమ్మయ్య, చిలకమర్రి రాజేందర్, కోరం సంతోష్, చల్లగురుగుల తిరుపతి, మల్లికంటి శంకర్, చిలకమర్రి లక్ష్మయ్యఉన్నారు.

# సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

**కళాశాల ప్రిన్సిపాల్ సరిత**



**ప్రజాపక్షం/రాయపర్తి:** విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.సరిత అన్నారు. శుక్రవారం సైన్స్ డే దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల/కళశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థులు తయారు చేసిన లైవ్ ఆర్గాన్, సోలార్ ఏనర్జీ, వాటర్ ట్యాంక్ అలారం, సెక్యూరిటీ అలారం, అగ్నిపర్వత నమూనా లతో పాటు పలు రకాల నమూనాలను విద్యార్థులు ప్రదర్శించారు. వాటి పనితీరు, ప్రాధాన్యతను ఉపాధ్యాయులకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ సరిత మాట్లాడుతూ మారుతున్న సమాజంలో విద్యార్థులు చదువుతోపాటు శాస్త్ర,సాంకేతిక విజ్ఞానాన్ని నేర్చుకోవాలని, పోటీ ప్రపంచంలో విద్యార్థులు నూతన ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. భారతదేశానికి సివి రామన్ చేసిన సేవలు మరువలేనివని, గొప్ప శాస్త్రవేత్తల అడుగుజాడల్లో ముందుకు వెళ్లాలని విద్యార్థులను సూచించారు. అనంతరం విద్యార్థులు సైన్స్ దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేసేలా వివిధ రకాల నృత్య ప్రదర్శనలు,పాటలను పాడి విద్యార్థులు ఘనంగా సైన్స్ డే దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లీలా,రమ్యసుధ,కల్పన,కలమ్మా, తదితరులు పాల్గొన్నారు.

# కంఠమహేశ్వర స్వామి ఉత్సవాలకు ఆహ్వానం



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని మైలారం గ్రామంలో త్వరలో జరుగనున్న కంఠ మహేశ్వర స్వామి ఉత్సవాలకు రావాలని కోరుతూ గ్రామానికి చెందిన గౌడ సంఘం నాయకులు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటీ శ్రీనివాస్ రెడ్డి కి శుక్రవారం హైదరాబాద్ ఆయన కార్యాలయం లో ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,కోల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# పనులు సద్వినియోగం

**ప్రజాపక్షం/దుగ్గొండి:** ఉపాధి హామీ పనులను వంద శాతం పూర్తి చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద తెలిపారు. శుక్రవారం దుగ్గొండి మండలంలోని చాపలబండ గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను కలెక్టర్ ఈ సందర్భంగా పరిశీలించి అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఉపాధి హామీ కూలీలతో పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి కూలీలతో మమేకమై ఏమైనా సమస్యలు ఉన్నాయంటూ అడిగి తెలుసుకున్నారు. కర్ణాలకుంటలో చేపడుతున్న ఈజీఎస్ పనుల ద్వారా నిర్మిస్తున్న ఫామ్ ఫండ్ తవ్వకాల పనులను కలెక్టర్ పరిశీలించారు.

# ఎంజిఎం హైస్కూలులో ఘనంగా సైన్సు దినోత్సవ వేడుకలు




**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఎంజీఎం హై స్కూల్ నందు భారతదేశ ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి.రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణ రోజు అయిన ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను జరుపుకుంటారు. అందులో భాగంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థిని ,విద్యార్థులచేత సైన్స్ ఫయిర్ నిర్వహించింది. ఇదివరకు రాష్ట్రస్థాయిలో ఎంపికైన ఎగ్జిబిట్ తో సహా నూతన పోకడలు కలిగిన వివిధ రకాల సైన్స్ ఎగ్జిబిట్లు, సైన్స్ నాటికలు, సైన్స్ సంతలు ,వివిధ రకాల నృత్య ప్రదర్శనలు నిర్వహించి ఆధ్యంతం పాఠశాల ఆవరణలో సర్వాంగ సుందరంగా సైన్స్ విశిష్టతను తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ, నేటి ప్రస్తుత పరిస్థితుల్లో మనిషికి, సైన్స్ కు అవినాభావ సంబంధం ఉందని ప్రతి విద్యార్థి శాస్త్ర సాంకేతిక విషయాలపట్ల సద్భావన కలిగి ఉండి సమాజానికి ఉపయోగపడే సమస్యల సాధనను సైన్స్ పరిజ్ఞానంతో ఆవిష్కరించి కొత్త ఒరవడిని సృష్టించి గొప్ప శాస్త్రవేత్తలు కావాలని భారత దేశ ఔన్నత్యాన్ని నలుమూలలా తెలియజేయాలని అందుకు పాఠశాల నుండే బీజం పడాలని, సైన్స్ పట్ల మక్కువ పెంచుకొని ఉన్నత విలువలు పెంపొందించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి ,సిలువేరు శ్రీనివాస్ ప్రిన్సిపల్ మధుకర్, సీనియర్ సైన్స్ ఉపాధ్యాయులు చిర్ర యాకేష్, రజని, కావ్య, శ్రీవిద్య, ఇతర ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అందర్నీ ఆకట్టుకున్న నేషనల్ సైన్సు దినోత్సవం




**ప్రజాపక్షం/మంగపేట :** మండలంలో జడ్పీహెచ్ఎస్ రాజుపేటలో అత్యంత వైభవోపేతంగా జాతీయ వైజ్ఞానిక దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు బాలాజీ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదటగా ఏఎంసి చైర్ పర్సన్ ఎర్రం సుమతి ప్రాజెక్టుల ఆవిష్కరణ ప్రారంభోత్సవ కార్యక్రమం సివి రామన్ ఫోటోకు పూలమాలతో నివాళులు అర్పించి ప్రారంభించారు. భౌతిక రసాయన జీవ శాస్త్రలకు సంబంధించిన ప్రయోగమేళ ప్రాజెక్టుల మేళ అందరిని బాగా ఆకట్టుకోవడం జరిగింది. అదే విధంగా అందరిని ఆకర్షితులను చేసే గొప్ప కార్యక్రమమైన 17 మంది నవీన శాస్త్రవేత్తలు వేషధారణలను ధరించి పాల్గొన్నారు. ఇది ప్రతి ఒక్కరిని ఆకర్షించడం జరిగింది. చక్కటి అద్భుతమైన ప్రాజెక్టులను తయారుచేసిన విద్యార్థులు వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు శాస్త్రవేత్తల రూపాలను ధరించిన విద్యార్థులకు వారిని తయారు చేసిన ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రస్తుత సమాజంలో శాస్త్ర విజ్ఞానం ఎంతో అద్భుతంగా ప్రపంచాన్ని ఆకర్షించే విధంగా ఆకట్టుకుంటుందన్నారు. అదే విధంగా ప్రపం చాన్ని మన భారతదేశ శాస్త్రవేత్తలు చంద్రయాన్ రూపంలో సవరయ్య రూపంలో కూడా అద్భుతాలు సృష్టించడం జరిగిందన్నారు. మన భారతీయ వైజ్ఞానిక పరంపరలో ఎంతోమంది శాస్త్రవేత్తలు భారతదేశం గురు స్థానంలో ఉండి ప్రపంచానికే అనేక రకాల శాస్త్రీయ నైపుణ్యాలను అందించడం జరిగిందన్నారు. అదే విధంగా విద్యార్థులను శాస్త్రవేత్తల రూపాలలో తయారుచేసిన ఉపాధ్యాయులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. అదే విధంగా ప్రాజెక్టులు తయారుచేసిన మరియు ఎస్సే రైటింగ్ లో పాల్గొన్న క్విజ్ కాంపిటీషన్ లో పాల్గొన్న ఉపన్యాస పోటీలలో పాల్గొన్న గెలుపొందిన విద్యార్థులందరికీ బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగమణి, జివిఎస్ఎన్ ప్రసాద్, జమున, పావని, నారాయణ,గణేష్, రాజ్యలక్ష్మి, రామారావు, గడ్డం శ్రీనివాస్, పద్మ, ప్రవీణ్, గుండారపు శ్రీనివాస్, పోషన్న, రాజయ్య, అల్లెం శ్రీనివాస్, మహాదేవి, సుజాత, సురేందర్ పాల్గొన్నారు.

# విద్యార్థులు సైన్సుపై మక్కువ పెంచుకోవాలి





**ప్రజాపక్షం/వాజేడు :** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను విద్యాశాఖ ఏఎంఓ మల్లారెడ్డి, ఎంఈఓ తేజవాత్ వెంకటేశ్వరరావు లు శుక్రవారం సందర్శించి పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఎంఓ మల్లారెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకోవాలని, నిజజీవితంలో విద్యార్థులకు సైన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని, శాస్త్ర సాంకేతిక రంగాలలో జరుగుతున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు నూతన ఆవిష్కరణలు తయారు చేసేందుకు సిద్ధంగా ఉండాలని, కావలసిన సమాచారాన్ని ఉపాధ్యాయులు, వార్తాపత్రికలు, ఇంటర్ నెట్ ల ద్వారా సేకరించి సృజనాత్మకతతో నూతన ఆవిష్కరణలు ఏర్పాటు చేసే విధంగా విద్యార్థుల కృషి ఉండాలని ఆయన అన్నారు. ఎగ్జిబిటర్ ల తయారికి సహకరించిన సైన్స్ ఉపాధ్యాయులు ఆనంద్, కుమార్ బాబులనుఅభినందించారు. అనంతరం ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి అంశాన్ని శాస్త్రీయ దృక్పథంతో చూడాలని, సివి.రామన్ సముద్రంపై ప్రయాణం చేస్తూ అతి తక్కువ ఖర్చుతో రామన్ ఎఫెక్ట్ ని కనుక్కొని ప్రపంచానికి తెలియజేశారని, మన చుట్టూ అనేక అంశాలు సైన్స్ తో ముడిపడి ఉంటాయని, గుర్తించలేకపోతున్నామని, శాస్త్రీయ దృక్పథంతో విద్యార్థులను ప్రయోజకులను చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదని, రామ న్ ఎఫెక్ట్ కనుగొన్న సందర్భంగాఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటామ ని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆనందరావు,ఉపాధ్యాయులు స్వరూప్ సింగ్, మల్లయ్య, ఆనంద్, రవి, కుమార్ బాబు,ప్రభాకర్,రాజేష్,రాజ్యలక్ష్మి,అమ్మాజీరాని, వస్య ఉన్నారు.

# సైన్స్ దినోత్సవం

**ప్రజాపక్షం/మల్హర్ :** మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్ క్విజ్ (భౌతిక రసాయన మరియు జీవ శాస్త్ర), శాస్త్రవేత్తలు సైన్స్ కు అందించిన సేవలకు సంబంధించి వ్యాస రచన పోటీలు మరియు సైన్స్ టెక్నాలజీ అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించి అనంతరం ఇంచార్జి ప్రధానో పాధ్యాయులు వి.కుమారస్వామి, ఉపాధ్యాయులు చేతుల మీదుగా 20 మంది విజేతలకు మెమోంటోలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పధ్యాయులు తిరుపతి, సైన్స్ ఉపాధ్యాయులు, వి.కుమారస్వామి, కె.శ్రీనివాస్, యం.శ్రీనివాస్, జయభాస్కర్, జగన్ నాయక్, వెంకటేశ్వర్లు శివలింగం, స్వర్ణలత, పూర్ణచందర్, సరస్వతి, శ్రీధర్, రాజేందర్, మహేష్, వినోద్ కుమార్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# అప్పారావు పేటలో సైన్స్ దినోత్సవం



**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండలంలోని అప్పాలరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ విజ్ఞాన దినోత్స వాన్ని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. సైన్స్ డే ని పురస్కరించుకొని విశ్వవిఖ్యాత శాస్త్రవేత్త, నోబెల్ గ్రహీత సర్ సి వి రామన్ చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు రవీందర్, సైన్స్ ఉపాధ్యాయులు శ్రవణ్ కుమార్, గీత తదితరులు పూలమాలవేసి ఆయనను, అయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు వర్కింగ్ మోడల్స్, ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. పాఠశాల ప్రయోగశాలలో ఉన్న ఉపకరణాలను ప్రదర్శించి సహచర విద్యార్థులకు వాటి ఉపయోగాలను వివరించారు. మానవ శరీరంలోని వివిధ అవయవాల పనితీరును వివరిస్తూ విద్యార్థులు రూపొందించిన మోడల్స్ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ బయోలాజికల్ సైన్స్ లో క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీంద్రనాథ్, భూలక్ష్మి, యాకయ్య, దయాకర్, రమేష్, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు పదవీ విరమణ సర్వసాధారణం

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఏవీఎస్ గా విధులు నిర్వహించిన కిషోర్ బాబు శుక్రవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, కిషోర్ బాబుని శాలువాతో సత్కరించి, పూలమాలలు వేసి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగికి సహజమని గత 29 సంవత్సరాలుగా క్రమశిక్షణ, అంకితభావంతో సేవ చేసిన కిషోర్ బాబు గొప్ప వ్యక్తి అని కొనియాడారు.విధి నిర్వహణలో అందరి మన్ననలు పొందడంతో పాటు, ఉత్తమ సేవలు అందించారని తెలిపారు. సాధారణ ఉద్యోగ జీవితం నుండి మొదలై తన ప్రయాణం లో ఏవీఎస్ గా పదవి విరమణ పొందడం తన క్రమశిక్షణకు, పట్టుదలకు నిదర్శనం అని తెలిపారు. రానున్న రోజుల్లో అష్టైశ్వర్యాలు ఆరోగ్యంతో ఉండాలని తెలిపారు. డిపిఆర్ఓ రామచంద్ర రాజు మాట్లాడుతూ కిషోర్ బాబు అంటేనే క్రమశిక్షణ అని, ఎవరిని నొప్పించకుండా తన పనులు తాను చేసుకుంటూ ఉద్యోగ బాధ్యత నిర్వహించాలని గుర్తు చేశారు. 29 సంవత్సరాలు ఉద్యోగ జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ఉన్నత స్థాయిలో పదవి విరమణ పొందడం తమ శాఖకి చాలా గొప్ప విషయం అన్నారు. జీవితంలో కిషోర్ బాబు మరింతగా ఉన్నతంగా స్థిరపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిషోర్ బాబు కుటుంబ సభ్యులు, మిత్రులు శర్మ, ఏపీఆర్ఓ బాబురావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటికకు స్థలం చూపాలని ముస్లింల ఆందోళన

## మృతదేహంతో గజ్వేల్ ఆర్డీవో కార్యాలయం వద్ద ఎర్రవల్లి ముస్లింల నిరసన



**ప్రజాపక్షం/గజ్వేల్:** స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని నిరసన వ్యక్తం చేస్తూ శుక్రవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఆర్డిఓ కార్యాలయం వద్ద ఆర్ అండ్ ఆర్ కాలనీ ఎర్రవల్లి గ్రామ ముస్లింలు మృతదేహంతో ఆందోళనకు దిగారు. మల్లన్న సాగర్ ముంపు గ్రామమైన ఎర్రవల్లి గ్రామస్తులు తమను అన్ని రకాలుగా ఆదుకుంటామని హామీ ఇస్తూ గజ్వేల్ పట్టణ శివారులోని ఆర్ అండ్ ఆర్ కాలనీకి అధికారులు తరలించగా, ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ముస్లింలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత నాలుగేండ్లుగా తాము పడుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తేచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చివరకు స్మశానవాటిక కైనా స్థలం కేటాయించాలని జిల్లా కలెక్టర్, గజ్వేల్ ఆర్డిఓ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నప్పటికీ ఫలితం లేకపోగా, మృతి చెందిన ముస్లింలను ఎక్కడ దహన సంస్కారాలు చేయాలో అర్థం కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము విదిలేని పరిస్థితులలో స్మశాన వాటికకు స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ మృతురాలు నజియా మృతదేహంతో గజ్వేల్ ఆర్డిఓ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగినట్లు తెలిపారు. ముంపు గ్రామమైన ఎర్రవల్లి గ్రామానికి స్మశాన వాటిక స్థలం కేటాయించే వరకు తాము ఆందోళన విరమించేది లేదని ఆర్డీవో కార్యాలయం వద్ద వారు భీష్మించుకు కూర్చున్నారు. ఈ క్రమంలో ఆర్డీవో కార్యాలయంలో వారు వినతి పత్రం అందజేశారు. ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్ తంజీముల్ మజీద్ కమిటీ చైర్మన్ సయ్యద్ మతీన్ అక్కడ చేరుకొని తాత్కాలిక పరిష్కారం చూపారు. మృతురాలు నజియా మృతదేహాన్ని గజ్వేల్ పట్టణంలోని దర్గాకు తరలించి పరిష్కారం చూపడం పట్ల ఎర్రవల్లి ముస్లింలు కృతజ్ఞతలు తెలిపారు.

# శాస్త్ర పరిజ్ఞానంతో విద్యార్థులకు చక్కటి భవిష్యత్తు

## ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి



**ప్రజాపక్షం/గజ్వేల్:** స్వేచ్ఛ లౌకిక జ్ఞానం కొరబడుతున్న ఈ రోజుల్లో విద్యార్థులు అన్ని రంగాలను ఆదర్శంగా నిలవాలని ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ లో సెయింట్ జేవియర్ టెక్నో లో నిర్వహించిన సైన్స్ ఫయిర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రస్తుత సమయంలో సైన్స్ ప్రపంచాన్ని శాసిస్తుందని, శాస్త్ర పరిజ్ఞానంలో విద్యార్థులు ఆసక్తి మరింత పెంచుకొని దేశానికి, రాష్ట్రానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. పాలకులు, విద్యా సంస్థలు విద్యా విధానంలో శాస్త్ర పరిజ్ఞానాభివృద్ధి కోసం మరింత ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులను ప్రోత్సహించాలని, కొత్త వస్తువులను రూపొందించి ప్రదర్శించడం విద్యార్థుల సృజనాత్మకు నిదర్శనంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త, మాజీ కౌన్సిలర్ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యకు 15 శాతం బడ్జెట్ కేటాయించాలని డిబిఎఫ్ పాదయాత్ర

## డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



**ప్రజాపక్షం/నిజాంపేట్:** రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో పాదయాత్ర నార్లపూర్ నుండి నిజాంపేట ఎమ్మార్వో కార్యాలయం వరకు డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్ అధ్వర్యంలో చెపట్టిన పాదయాత్ర ను నార్లపూర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం ఉదయం డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. రానున్న బడ్జెట్ లోనైనా ఎన్నికల హామీ ప్రకారం 15 శాతం నిధులు కేటాయించి మాట నిలబెట్టుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కరువై విద్యార్థులు సమస్యల మధ్య చదువులు సాగిస్తున్నారని అన్నారు. బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని డిబిఎఫ్ పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని చేపట్టిందని తెలిపారు. ముఖ్యమంత్రికి విద్యార్థులు తల్లిదండ్రులు పోస్ట్ కార్డు రాసి ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ పాదయాత్ర లో నిజాంపేట మండల నాయకులు డిబిఎఫ్ బత్తుల కోటేశ్వర్, స్వామి, జగన్, మద్దికుంట నర్సింలు, తోట మీది చంద్రం, బ్యాగరి రాజు, మహమ్మద్ యాకూబ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. ఈ పాదయాత్ర నార్లపూర్ నుండి వెంకటాపూర్, కల్వకుంట, రజాక్ పల్లి మీదుగా నిజాంపేట జెడ్ పిహెచ్ఎస్ పాఠశాల మీదుగా తహసీల్దారు కార్యాలయం వరకు 9 కిలో మీటర్ల పాదయాత్ర నిర్వహించి తహసీల్దారుకు వినతిపత్రం అందజేసినారు. నార్లపూర్, కల్వకుంట్ల ఉన్నత పాఠశాలల విద్యార్థులు, రజాక్ పల్లి, నిజాంపేట,ఉపాధ్యాయ, అంబేద్కర్ సంఘాల నాయకులు సంఘిబావం ప్రకటించారు.

# యూసుఫ్‌పేట పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల పరిధిలోని యూసుఫ్‌పేట ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గా కోమలంచ శ్రీజ, ఆర్జేడీగా అక్షిత్, జాయింట్ కలెక్టర్ గా సాత్విక్, డీఈవోగా శ్రీవర్ష, ఎంఈవోగా ఎల్లంపల్లి అర్చన, హెడ్మాస్టర్లుగా అఖిల, శివశంకర్, ఉపాధ్యాయులుగా శ్రీతేజ,స్వాతి, హరిచందన, రిజ్వాన్, వరుణ్ లు వ్యవరించగా, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలతి దేవి బహుమతులు అందజేయగా ఉపాధ్యాయ సిబ్బంది పద్మ, శ్రీనివాస్, నర్సింలు, కనకయ్య, హీరాలాల్, పవన్, రఫీక్, శ్రవణ్, రాజేందర్ వీరేశం లు పర్యవేక్షించారు.ఘనంగా స్వపరిపాలన దినోత్సవం.

# శ్రీవిద్య పాఠశాలలో ఘనంగా సైన్స్ డే

**ప్రజాపక్షం/పాపన్నపేట:** విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తి కల్పించి భవిష్యత్ లో ఎన్నో ఆవిష్కరణలు చేసి సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థులకు ప్రోత్సహించామని శ్రీ విద్య పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో వివిధ తరగతుల విద్యార్థులు సైన్స్ ప్రయోగ పరికరాలతో కొన్ని ప్రాజెక్టులు తయారు చేసుకొచ్చారు. వారు తయారు చేసిన ప్రాజెక్టులు గురించి తోటి విద్యార్థులకు ఉపాధ్యాయులకు చక్కగా విశ్లేషించారు. సైన్స్ ప్రయోగ ప్రాజెక్ట్ చేయడానికి విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రోత్సహించడంతో వివిధ నైపుణ్యాలతో ప్రాజెక్టులు తయారు చేసి సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నిరలాక్ష్యప్ప, ఉపాధ్యాయులు సునీత, నిర్మల, వనజ, ప్రియాంక, దుర్గ, విజయ, పల్లవి, వసంత, అనురాధ, విలాస్, జ్యోతిరాజ్, షీలా తదితరులు పాల్గొన్నారు.


# రాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ డే

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని రాం పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సివి రామన్ జన్మదిన సందర్భంగా, సైన్స్ టీచర్లు అన్నారం అర్జున్, కుమారస్వామి ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల భౌతిక రసాయన శాస్త్రలకు సంబంధించిన ప్రయోగాలను విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపెట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు రకాలైన ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, నరేష్, చంద్రకాంత్, షాదుల్ లు పాల్గొన్నారు.

# బగలాముఖి శక్తిపీఠంలో అమావాస్య పూజలు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండల కేంద్రమైన శివ్వంపేటలోని బగలాముఖి శక్తిపీఠంలో శుక్రవారం అమావాస్యను పురస్కరించుకొని అమ్మవారికి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అమ్మవారికి మహాపూజ, మహా మంత్రహావనము చేశారు. భక్తులు ఉదయం నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్‌గౌడ్, ఆలయ పూజారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నగరంలో పౌర హక్కుల దినోత్సవం



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని నగరం గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్సీ కాలనీలో శుక్రవారం రోజు పౌర హక్కుల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అంటరానితనం కులవ్యవస్థ 2 గ్లాసుల పద్ధతి దేవాలయాల ప్రవేశం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు ఏవైనా జరిగాయా అలాంటి ఏమైనా ఉంటే మా దృష్టికి తీసుకురావాలని సంబంధిత అధికారులు తెలిపారు. పౌరహక్కుల దినోత్సవం ప్రతి నెల చివరి రోజున మండలంలోని ఏదో ఒక గ్రామంలో ఏర్పాటుచేసి అక్కడ ఉన్న ప్రజలకు ఈ సమస్యల పైన అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఇమాద్, కార్యదర్శి ఆరిప్ హుస్సేన్ పోలీస్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అల్లాదుర్గంలో జాతీయ సైన్స్ దినోత్సవం



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** సైన్స్ లేకుంటే ప్రపంచ మనుగడలేదని, సైంటిఫిక్ స్టూడెంట్ ఫడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బాన్సువాడ వేదాంత్ మౌర్య అన్నారు. ప్రపంచ సైన్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం కస్తూరిబా గాంధీ పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సైన్స్‌డేని పురస్కరించుకొని మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేస్తు వాటిపైన మ్యాజిక్ ప్రదర్శన చేస్తు విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం స్రవంతి, ఎస్ఎస్ఎఫ్ నాయకులు తొ క నర్సింలు, నక్క శ్రీధర్, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఎస్ ఎన్ ఎల్ సిగ్నల్ లేక ఇబ్బందిలు

**ప్రజాపక్షం/రేగోడు:** రేగోడు మండల కేంద్రంలోని టెలికం రంగంలో ప్రైవేట్ సంస్థలను అధిగమించి లాభాల వాటిలోకి వస్తున్న బిఎస్ ఎల్ ఎల్ రేగోడు మండల కేంద్రంలోని వెనుకబడిపోయింది వినియోగదారులు ఇప్పు డిప్పుడే బిఎస్ ఎల్ ఎల్ వైపు ఆకర్షిస్తుండగా నిర్వహణ అధ్వానంగా ఉండడంతో బిఎస్ ఎల్ ఎల్ వినియోగదారులు విసిగిపోతున్నారు కరెంటు పోయిందా చాలు సిగ్నల్ రావడం లేదని బాబోయ్ ఇదేం బిఎస్ ఎల్ ఎల్ ఎక్చైంజ్ కార్యాలయం ఉన్నప్పటికి అందుబాటులో ఎవరు ఉండరని పర్యవేక్షణ కూడా లేకపోవడం వల్లే సిగ్నల్ రాకుండా పట్టించుకునే వారు లేరని వాపోతున్నారు ఇప్పటికైనా బిఎస్ ఎల్ ఎల్ అధికారులు సిగ్నల్ ఇబ్బంది లేకుండా చూడాలని కోరుతున్నారు.

ఏడుపాయల్లో మూడవ రోజు

# అంగరంగ వైభవంగా రథోత్సవం





**ప్రజాపక్షం/పాపన్నపేట:**ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గామాత ఆలయం దుర్గమ్మ నామస్మరణతో మారుమ్రోగింది. మూడవ రోజు శుక్రవారం కన్నులు మిరుమిట్లు గొలిపే విధంగా రథోత్సవం జరిగింది. ఏడుపాయల దండకారణ్యం దుర్గమ్మ నామస్మరణతో మారుమ్రోగింది. ఈ రథోత్సవా నికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఏడుపాయల్లో జరిగే కార్యక్రమాల్లో మొదటి రోజు ఉపవాసదీక్షలు ప్రాముఖ్యత కాగా రెండవ రోజు బండ్ల ఊరేగింపు కార్యక్రమానికి లక్షలాది మంది భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని, మూడవ రోజు జరిగే రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని వనదుర్గామాతకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ రథోత్సవ కార్యక్రమాన్ని ఆనవాయితీ ప్రకారంఆలయ ఇఓ చంద్రశేఖర్ తహసిల్దార్ లు నాగ్సన్‌పల్లి గ్రామానికి చెందిన బొట్టు దారులైన లచ్చి రెడ్డి గారి కుటుంబం నుండి వతన్ గల గంగారెడ్డి గారి సాయిరెడ్డి ఇంటికి చేరుకొని బొట్టుసమర్పించి రథోత్సవ కార్యక్రమానికి 18 బాటల వారితో కలిసి రావాలని కోరడంతో అయన పనిబాటల వారితో కలిసి రాజగోపురం వద్ద గల ముత్యాలమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన చవడి వద్దకు చేరుకున్నాను. అత్యంత్య ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార క్రమం ముందుగా, ఇఓ చంద్రశేఖర్ అనవాయితీ ప్రకారం రాజగోపురం వద్ద ఉన్న నాగ్సన్‌పల్లి గ్రామానికి చెందిన రథోత్సవం హక్కుదారులైన లచ్చిరెడ్డి గారి వద్దకు డప్పు చప్పుళ్లు, మేళ తాలాల మధ్య ఎనోమెంట్ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం రెవెన్యూ అధికారులను ఎదుర్కొని అమ్మవారి గుడివద్దకు వెళ్లి అక్కడి నుండి దుర్గమ్మ ఉత్సవ విగ్రహాన్ని ఊరేగింపుగా రథం వద్దకు ఎదుర్కొని వచ్చారు. అనంతరం 18 కులాలకు చెందిన పనిబాటల వాళ్లు రథం ముందు పట్టుపరిచి మంత్రాలతో దండకాలు వేస్తూ అన్నం వ్రతం పట్టుపోశారు. అనంతరం దుర్గమ్మ నామస్మరణలతో రథం లాగే కార్యక్రమం రథం గుండు నుండి రాత్రి 9 గంటలకు ప్రారంభంకాగా రాజ గోపురం వరకు 12 గంటల వరకు కొనసాగింది. వెలదిగా తరలి వచ్చిన భక్తులు రథాన్నిలాగి తరించి పోయారు. ఈ రథోత్సవ ఈ కార క్రమంలో దుర్గమ్మ నామస్మరణ కోండా కోనల్లో ప్రతిధ్వనించింది. ఈ కార్యక్రమం రాజగోపురం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని లక్షల మంది భక్తులు తిలకించితరించి పోయారు.



**అబ్బురపరిచిన రథం అలంకరణ**

ఏడుపాయల జాతరలో చివరి ఘట్టమైన రథోత్సవ కార్యక్రమానికి దేవాదాయ శాఖ సిబ్బంది ఎంతో సుందరంగా రథాన్ని అలంకరించారు. వివిధ రంగులతో రథాన్ని తీర్చిదిద్ది వివిధ రకాల పూలు, విద్యుత్ కాంతులతో అలంకరించారు. విద్యుత్ దీపాల మధ్య అమ్మవారి రథం భక్తులకు ఎంతో ఆకర్షణగా నిలిచింది. రథంలో ఉంచిన ఉత్సవ విగ్ర దేదీప్యమానంగా వెలుగొందడంతో భక్తులు దర్శించుకొని పులకరించిపోయారు.

**జాతరలో నీటి సరఫరా బంధు.. భక్తులకు ఇక్కట్లు**

ఏడుపాయల జాతర లో భక్తులకు త్రాగు నీరు సరఫరా కాక నానా ఇబ్బందులు పడ్డారు. జాతరలో భాగంగా తాత్కాలికంగా ఏర్పాటు చేసిన నీటి కుళాయిలతో పాటు వసతి గృహాల్లో నీరు లేక పోవడంతో మినరల్ నీరు కొనుగోలు చేసి వంటలు చేసుకున్నారు. మహిళలకు ఏర్పాటు చేసిన మూత్రశాలలో మరుగుదొడ్లు నీరు సరఫరా కాకపోవడంతో పడరాని పాట్లు పడ్డారు. జాతర నిర్వహణలో విధులు నిర్వహించేందుకు వచ్చిన పలు శాఖల అధికారులకు నీటి గోస తప్పలేదు. జాతర ప్రారంభమైన మొదటిరోజు నీరు సరఫరా కాక మహిళలు ఇబ్బంది పడి ఈవో కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. దీనితో అయినా అల్లర్టు కావలసిన అధికారులు భక్తుల మాట పెడచెవులు పెట్టారు. రెండవ రోజు కూడా నీటి సరఫరా బందుకోవడంతో నాన్న ఇబ్బందులు పడ్డారు. మరికొందరు మీడియా ముందు వారి బాధలును వేళ్ళబుచ్చుకున్నారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక... కార్యక్రమాలు...జబర్దస్ జోకులు**

ఏడుపాయల జాతర లో భక్తుల కు ఉత్తేజ పరిచేందుకు మెదక్ డీపీఆరో ఓ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గురువారం రాత్రి జబర్దస్త్ నటులు చేసిన నటనలు భక్తుల కు ఎంతగానో ఆకర్షించాయి. ఏది ఏమైనా జాతర నిర్వహణ లోఆలయకార్యనిర్వహణాధికారి వివిధ శాఖలను సమన్వయం చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని భక్తులు విమర్శిస్తున్నారు.

## ఏడుపాయల జాతరలో మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/పాపన్నపేట:**ఏడుపాయల వన దుర్గ భవాని మహాశివరాత్రి జాతర ఉత్సవంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంట రెడ్డి తిరుపతి రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. వారు శుక్రవారం ఏడుపాయల కు చేరుకోగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం జాతర ఉత్సవాలలో చివరి ఘట్టమైన రథ ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ జిల్లా మాజీ పాలక మండలి చైర్మన్ బాల గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు గురుమూర్తి గౌడ్, లింగారెడ్డి, కిష్టయ్య, నవీన్, సంజీవ రెడ్డి, మల్లేశం, సాయి రెడ్డి, బాప రావు, శ్రీనివాస్, శ్రీనాథ్, అనిల్ రెడ్డి తోపాటు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## చికెన్‌ను తగిన జాగ్రత్తలతో తింటే ఏమి కాదు

చికెన్ మేళాలో

ఎమ్మెల్యే సునీత రెడ్డి



**ప్రజాపక్షం/నర్సాపూర్;** ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా కోళ్లకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకిందని చికెన్ను 70 డిగ్రీల సెంటీమీటర్లతో ఉడికించి తిన్నట్లయితే ప్రజలకు ఎటువంటి ఆహా జరగదని ఎమ్మెల్యే సునీత రెడ్డి అన్నారు. శుక్రవారం నర్సాపూగోల్డెన్ చికెన్ యజమాని టిఆర్ఎస్ నాయకులు షేక్ హుస్సేన్ ఆధ్వర్యంలో చికెన్ మేలా నిర్వహించారు. ఈ చికెన్ మేళాలో పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నహీముద్దీన్ నాయకులు జితేందర్ రెడ్డి, సేరాజుపతి రాకేష్ గౌడ్, జ్ఞానేశ్వర్ శ్రీనివాస్ రెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## చిరుధాన్యాలను కాపాడుతున్న మహిళా రైతుల కృషి భేష్

మాజీ ఐపిఎఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ త్రిలోచన మహాపాత్ర



**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధిః** సంగారెడ్డి జిల్లా జహిరాబాద్ డిడిఎస్ కేవికలో భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి ఆద్వర్యంలో శుక్రవారం పంట రకాలు ,రైతుల హక్కులపై శిక్షణ ,అవగాహన ,సదస్సు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోని 16 కృషి విజ్ఞాన కేంద్రాల శాస్త్రవేత్తలు రైతులు పాల్గొన్నారు. మాజీ ఐసిఏఆర్ డైరెక్టర్ జనరల్ త్రిలోచన మహాపాత్ర ముఖ్య అతిథిగా హాజరు కాగా పిపివిఎఫ్ ఆర్‌పి రీజనల్ జనరల్ దినేష్, అగర్వాల ,ఆటారి జోన్ షేక్ మీరా డిడియస్ బోర్డు మెంబెర్ రామాంజనేయులు ,ఈడి దివ్య భారతీయ వరి పరిశోధన శాస్త్రవేత్త అరవింద్ కుమార్, చిరుధాన్యాల ప్రధాన శాస్త్రవేత్త హరిప్రసాద్ ,ప్రిన్సిపల్ సైటిస్ట్ వీఆర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. 40 రకాల విత్తనాలు పంటలను కాపాడుతున్న డిడియస్ మహిళ రైతులను రామాంజనేయులు అభినందించారు. శాస్త్రవేత్త హరిప్రసాద్, మాట్లాడుతూ ఐఐఎంఆఆర్‌లో పరిక్షించి 59 రకా చిరుధాన్యాలను రిజిస్టర్ చేస్తామన్నారు. జీవ వైవిద్యాన్ని కాపాడుతూ విత్తనాల బ్యాంక్ ను ఏర్పాటు చేయడం హర్షనీయమని దినేష్ కుమార్ అన్నారు. పాత పంటలను విధిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మీరా సూచించారు. మహాపాత్ర మాట్లాడుతూ చిరుదాన్యాలను ముందు తరాలకు తెలిసేలా చేస్తు సేంద్రియ వ్యవసాయం చేయడం గొప్ప విపయమని అభినందించారు.

## కృత్రిమ మేధ ద్వారా ఉత్తమ భవిత

(ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ -ఎఐ)

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/నర్సాపసూర్:**విద్యార్థుల్లో కృత్రిమ మేధా ద్వారా ఉజ్వలమైన భవిష్యత్తు ఉందన్నారు. శుక్రవారం నర్సాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను సందర్శించారు. పాఠశాలలో కృత్తిమ మేధా కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాథమిక స్థాయిలో అభ్యసనా సామర్థ్యాలు పెంపుకై పిల్లలు చదవడం రాయడం సంబంధించి కృత్రిమ మేధా (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) కార్యక్రమం పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేసి ఈ ల్యాబ్ లో కుత్రిమ మేధా సాఫ్ట్వేర్ను పొందుపరిచి విద్యార్థిని, విద్యార్థులు చదవడం రాయడం ఇటువంటి సామర్థ్యాలు పెంపొందించుటకై నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. కృత్రిమ మేధతో విద్యార్థులు ఎలా ఆలోచిస్తున్నారో అర్థం చేసుకోగలిగే లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ను కూడా నిర్మించవచ్చని చెప్పారు. కృత్రిమ మేధా, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అమలు చేసే విధానం దీనికి కావలసిన వసతులు సమీకరించుకుని జిల్లాలోని 06 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలైన తూప్రాన్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మనోరాబాద్ మండలం కాళ్ల కళ్ళు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నర్సాపూర్ నెంబర్ 02 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, హవేలీ ఘన్పూర్ మండలం బూరుగుపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నిజాంపేట్ మండల్ పరిషత్ ప్రాథమిక పాఠశాల, మాసాయిపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేసిన ఆరు పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేసుకుని మానిటరింగ్ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో తహసిల్దార్ శ్రీనివాస్, అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ రేణుకఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి శ్రీధర్ గుప్తకు ఆహ్వానం

**ప్రజాపక్షం/నర్సాపసూర్:**నర్సాపూర్ మండల పరిధిలోని చిన్న చింతకుంట గ్రామంలో ఈనెల 8 నుంచి 12 వరకు నిర్వహించనున్న శ్రీ రేణుక పరమేశ్వరి శ్రీ రేణుకఎల్లమ్మ దేవత ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని గ్రామ మాజీ సర్పంచ్ బుర్ర సురే ష్ గౌడ్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ లో ఈ ఉత్సవాలకు రా వాలని ప్రముఖ వ్యాపారవేత పైడి శ్రీధర్ గుప్తకు ఆహ్వాన పత్రిక ను అందజేశారు. 12న దేవత పూజ రేణుక జమదగ్ని కళ్యాణం హారతి తీర్థ ప్రసాద వితరణ సాయంత్రమై ఐదు గంటలకు సామూహిక బోనాల ఊరేగింపు కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలతోపాటు చుట్టుగుప్పక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మురళి గౌడ్ కిష్టాగౌడ్ తదితరులు ఉన్నారు.

## బగలాముఖి శక్తిపీఠంలో అమావాస్య పూజలు



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండల కేంద్రమైన శివ్వంపేటలోని బగలాముఖి శక్తిపీఠంలో శుక్రవారం అమావాస్యను పురస్కరించుకొని అమ్మవారికి ఉపాసకులు శా స్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో పూ జలు నిర్వహించారు. అమ్మవారికి మహాపూజ, మహామంత్రహావనము చేశారు. భ క్తులు ఉదయం నుంచి పెద్ద సంఖ్యలో పా ల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్‌గౌడ్, ఆల య పూజారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి- చీఫ్ సెక్రటరీ శాంతికుమారి

✻ సిద్దిపేట జిల్లాలో 20595 విద్యార్థులు- 43 కేంద్రాలు–జిల్లా కలెక్టర్ మనుచౌదరి



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వప్రదాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మార్చి 5నుండి 25 మార్చి వరకు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షలనిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసి అధికారులలు నియమించి ఏలాంటిమాస్ కాపీయింగ్ తావులేకుండ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు.

**సిద్దిపేట జిల్లాలో 43 కేంద్రాలు– 20595 విద్యార్థులు – కలెక్టర్**

సిద్దిపేట జిల్లాలో మార్చి నుండి 25 జరిగే ఇంటర్ వార్షిక పరీక్షల్లో జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.జిల్లాలో 43 పరీక్ష కేంద్రాలు, 20595 విద్యార్థులను పరీక్ష హాజరుకానున్నట్లు తెలిపారు. వీరిలో ఫస్టియర్ విద్యార్థులు 9770, సెకండ్ ఇయర్ 10815 విద్యార్థులు ఉన్నారన్నారు. పరీక్షలను నిస్పాక్షపాతంగా నిర్వహించేందుకు చీఫ్ సూపరిండెంట్లు, ఫ్లయింగ్ స్కాడ్స్,సిట్టింగ్ స్కాడ్స్, ఏర్పాటు చేసి కఠినమైన నిఘా పెడుతామన్నారు. స్ట్రాంగ్ రూం వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసి ,ఇందుకోసం కస్టోడియన్, డిపార్టుమెంట్ అధికారులను నియమించామని, అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ ఉన్నందున జిరాక్స్ సెంటర్లను మూసివేస్తామన్నారు.



పరీక్ష కేంద్రాల్లో ఎవ్వరు సెల్ఫోన్ తీసుకరావద్దని , విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా ఆర్టీసి వారు సమన్వయంతో అవసరమైన మార్గాల్లో బస్సు సర్వీసులు నడిపించేలా చర్యలు తీసుకుంటామన్నారు. పరీక్ష కేంద్రాల ఫస్టు ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ కిట్లు, తగిన మందులతో మెడికల్ ఆశాలను అందుబాటులో ఉంచుతామన్నారు. పరీక్ష సమయాల్లో ఏలాంటి విద్యుత్ అంతరాయం కలుగకుండ చర్యలు తీసుకుంటామన్నారు. ఈకాన్ఫరెన్స్లో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, అబ్దుల్ హమీద్, ఆర్డీఓలు సదానందం, రాంమూర్తి, డిఆర్ఓ నాగరాజమ్మ జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవీందర్రెడ్డి డిఈఓ శ్రీనివాస్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ లో రాష్ట్రస్థాయి బేస్బాల్ పోటీలు ప్రారంభం




**ప్రజాపక్షం/గజ్వేల్:**విద్యతో పాటు విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ ఐఓసి వద్ద రాష్ట్రస్థాయి బేస్బాల్ పోటీలను జిల్లా అధ్యక్షులు నిమ్మ రంగారెడ్డితో కలిసి ప్రారంభించినారు. క్రీడలకు కులాలు, మతాలు, వర్గాలు, ప్రాంతాలు అంటూ ఏమి ఉండవని, ఎవరైనా నైపుణ్యతను చాటి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, నాయకులు సమీర్, లక్ష్మారెడ్డి, రమేష్ గౌడ్, కన్నా యాదవ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ ను కలిసిన కనకయ్య ముదిరాజ్

**ప్రజాపక్షం/గజ్వేల్:** గజ్వేల్ బిఆర్ఎస్ పార్టీ నేత, మున్సిపల్ మూడవ వార్డు తాజా మాజీ కౌన్సిలర్, లక్ష్మీ ఫౌండేషన్ చైర్మన్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య, ఎఫ్డీసీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డితో కలిసి శుక్రవారం మాజీ సీఎం కెసిఆర్ ను ఎర్రవల్లి లోని వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా మున్సిపల్ అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు కేటాయించినట్లు గుర్తు చేశారు. కెసిఆర్ హయాంలో గజ్వేల్ నియోజక వర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, గజ్వేల్ మున్సిపల్ రాజకీయాలను ఆయన దృష్టికి తేగా, వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలని, ముదిరాజులు పార్టీకి అండగా నిలవాలని, రాజకీయంగా ఎదగాలని కెసిఆర్ స్పష్టం చేసినట్లు ఆయన చెప్పారు. తాను అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చినట్లు వివరించారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**ప్రజాపక్షం/దుబ్బాక:** దుబ్బాక నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దుబ్బాకలోని ప్రభుత్వ డిగ్రీకళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భవాని, వైస్ ప్రిన్సిపాల్ శ్యాంసుందర్ తదితరులు ఉన్నారు. ధర్మాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం సాదత్ ఆలీ ఆధ్వర్యంలోజాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సివీ రామన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి ఆర్పించారు.

# గీతం చేంజ్ మేకర్స్ కార్యక్రమం

సైన్స్ దినోత్సవ వేడుకల్లో డాక్టర్ కృష్ణ ఎల్లా



**ప్రజాపక్షం /పటాన్చెరు :** సరళమైన భాషలో సైన్స్ గురంచి ఆలోచిస్తే ప్రపంచానికి ఉత్తమ పరిష్కారాలను కనుగొంటారని పద్మభూషణ్ ఆవార్డు గ్రహిత ,ప్రఖ్యాత భారతీయ శాస్త్రవేత్త ,వ్యవస్థాపకుడు వ్యాక్సిన్ అమిష్కర్త డాక్టర్ కృష్ణ ఎల్లా అన్నారు. వ్యవసాయ కుటుంబంలో తన పెంపకాన్ని గుర్తు చేసుకుంటూ డాక్టర్ ఎల్లా శాస్త్రీయ విచారణలో సరళత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా గీతం ఛేంజ్ మేకర్స్ సిరిస్ లో భాగంగా శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో భారత్ బయోటెక్ ఎండి ,ముఖ్య కార్యనిర్వహణాదికారి డాక్టర్ ఎల్లా సైన్స్ వ్యవస్థాపకతలో తన అద్భుతమైన ప్రయాణాన్ని పంచుకున్నారు. తన లోతైన అవగాహన అనుభవాల ద్వారా గీతం విద్యార్థులతో పాటు జంట నగరాల్లోని పది ప్రముఖ కళాశాలలల నుంచి వచ్చిన 550 మందితో పాటు పరిశోధకులకు కూడా స్ఫూర్తి నిచ్చారు. డాక్టర్ ఎల్లా భారత్ బయోటిక్ ను స్థాపించడం నుంచి కోవాక్సిన్ బైప్బార్ టీసీవీ రోటావాక్ వంటి సంచలనత్మాక వ్యాక్సిన్ ల అభివృద్ధి వరకు తన ప్రయాణాన్ని వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా నాలుగు బిలియన్లకు పైగా వ్యాక్సిన్ మోతాదులు పంపిణి చేయడంతో పాటు అనువాధ పరిశోదనకు ఆయన చేసిన కృషి ప్రపంచ ఆరోగ్య సంరక్షణను మార్చడంతో పాటు లక్షలాది మంది జీవితాలను సానుకూలంగా ప్రభావితం చేస్తోందనడంలో అతిశయోక్తి లేదు. ఉహ ఆచరణాత్మకతకు విలువ నిచ్చే ఆవిష్కరణ సంస్కృతిని సమర్థిస్తూ యువ మనస్సులు తమ పరిసరాలను గమనించి ప్రశ్నలు అడగాలని డాక్టర్ ఎల్లా ప్రోత్సహించారు. ప్రపంచం చాలా విభజించపడింది. ఆ అంతర్థాన్ని తగ్గించడానికి అవిష్కరణ కీలకం ,భారత దేశం 12 నుంచి 15 శాతం జాతీయ స్థూల ఉత్పత్తి (జిడిపి )వృద్దిని కోరుకుంటే ఆవిష్కరణ మాత్రమే సాధ్యం అని ఎల్లా స్పష్టీకరించారు. భారత దేశంలో ప్రస్తుత ఆవిష్కరణ స్థితిపై ఆయన విచారం వ్యక్తం చేస్తూ అందుబాటులో ఉన్న శాస్త్రీయ జ్ఞాన సంపదను గుర్తించాలని సైన్స్ యొక్క ప్రాథమిక సూత్రాలను స్వీకరించాలని బావి పౌరులను కోరారు. కేవలం ఇద్దరు ఉద్యోగులతో ప్రారంభమైన భారత్ బయోటిక్ ప్రయాణం ప్రస్తుతం ఐదు ప్రదేశాలలో నాలుగు వేల మంది బృందానికి ఎదిగిందన్నారు. జీవితంలో అంతర్భాగంగా క్లినకల్ పరిశోధన యొక్క ప్రాముఖ్యతను సమస్య పరిష్కారం వైపు దృక్పథంలో మార్పు యొక్క అవసరాన్ని డాక్టర్ ఎత్తి చూపారు. తొలుత గీతం హైదరాబాద్లో నెలకొల్పిన మల్టీ డిసిప్లీనరీ యూనిట్ ఆఫ్ రిసెర్చ్ ఆన్ ట్రాన్స్షనల్ ఇనిషియేటివ్స్ ని డాక్టర్ ఎల్లా ప్రారంభించారు. ఈ అత్యాధునిక పరిశోధనా కేంద్రం ఇంటర్ డిసిప్లీనరీ పరిశోధనలను ప్రోత్సహించం ముఖ్యమైన ప్రాంతీయ జాతీయ ప్రపంచ సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకుంది. శాస్త్రీయ ఆవిష్కరణలో ఆచరణాత్మక అనువర్తనాల ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ పరిశ్రంమ అవసరాలతో వారి ప్రాథమిక పరిశోధనా ప్రాజెక్టులను చేపట్టాలంటూ డాక్టర్ ఎల్లా గీతం పరిశోధకులను ప్రొత్సహించారు. గీతం ఎంఐటీ వంటి ప్రఖ్యాత సంస్థలతో పోల్చిన డాక్టర్ ఎల్లా గీతం వ్యవస్థాపకుల దార్శనిక నాయకత్వానికి గాను డాక్టర్ ఎంవీవీఎస్ మూర్తి ఆయన మనవడు ఎం శ్రీభరత్ లకు ధన్యవాదాలు తెలిపారు.

# గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం

**ప్రజాపక్షం /హత్నూర** :హత్నూర మండలం పన్యాల గ్రామంలో వ్యవసాయ కళాశాల రాజేంద్రనగర్ ఆర్ఏ డబ్ల్యూ ఈపి విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ విధానాలు స్థితిగతులను తెలుసుకొని గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణ గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం ద్వారా అధ్యయనం చేసినట్లు సంగుపేట్ సమన్వయకర్త శాస్త్రవేత్త రాహుల్ విశ్వకర్మ పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో విద్యార్థులు గ్రామంలో పర్యటించి రైతులతో సంభాషించి వారి సమస్యలను గురించి తెలుసుకొని వాటి పరిస్కరించడానికి గాను రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు గ్రామ పటం చిత్రాల రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా గ్రామం యొక్క వనరులను గ్రామ పటం ద్వారా చిత్రీకరించి గ్రామంలోని అక్షరాస్యత వైద్య సదుపాయాలు ప్రజా సంరక్షణ ,పశుపోషణ, రవాణా ,సేవా రైతుల వర్గీకరణ భూముల రకాలు జనాబా భౌగోళిక ప్రాంతం ,వ్యవసాయం పంటల సాగు, దిగుబడులు చీడ పీడల



నివారణకు అచరిస్తున్న మొదలగు విధానాలు గ్రామ వనరులు తదితర అంశాలపై చార్ట్లో చిత్రీకరించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రమేష్, ఏరువాక కేంద్రం సంగుపేట ప్రతినిధి శ్రీకాంత్, రైతులు బుచ్చిరెడ్డి ,మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, అరుణ్ కాంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మల్లేశం , పోచయ్య హనుమాండ్లు ,దత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# మేరు కులస్తుల సంక్షేమానికి కృషి

-టైలర్స్ వేడుకల్లో గూడెం మధుసూదన్ రెడ్డి




**ప్రజాపక్షం /పటాన్చెరు :** ప్రస్తుత పోటీ ప్రపంచంలో కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న మేరు (దర్జీ) కులస్తుల సంక్షేమానికి కృషి చేస్తామని సీనియర్ నాయకులు మధుసూదన్ రెడ్డి అన్నారు. టైలర్స్ డే పురస్కరించుకొని పటాన్చెరు మండలం ఇంద్రేశం గ్రామ పరిధిలో దర్జీ సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేరు కులస్థుల కోసం గతంలో స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఇంద్రేశం లో సొంత నిధులతో 200 గజాల స్థలాన్ని కొనుగోలు చేసి అందించడం జరిగిందని గుర్తు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులోను వారికి పెద్దపీట వేశారని తెలిపారు. భవిష్యత్తులోనూ వారికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్లు శంకర్ యాదవ్, సఫాన్దేవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మేన్, విజయ్ కుమార్, నర్రా బిక్షపతి ,పృథ్వీరాజ్, చంద్రశేఖర్ ,అంతిరెడ్డి, చంద్రకుమార్ ,సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆలయ ధర్మకర్త జయప్రకాష్‌రెడ్డి పై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/కొమురవెల్లి:** ఆలయ ధర్మకర్త జయప్రకాష్రెడ్డి పై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు నర్సింహులు అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసుకున్న సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహోత్సవాల్లో ముఖ్య ఘటం మహాశివరాత్రి పర్వదినా పెద్ద పట్నం రోజున వివాదాస్పద ఆలయ ధర్మకర్త జయప్రకాష్రెడ్డి పాదరక్షలు ధరించి చేతిలో కర్ర పట్టుకొని పెద్దపట్నం మొత్తం కలియ తిరిగి భక్తులపై బూతు పురాణంలో తిట్టటం జరిగిందని, రెండవ వారంలో ప్రైవేటు బ్యాంకు సిబ్బంది పై దౌర్జన్యం చేశారని అన్నారు.కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ చైర్మన్ను నియమించకుండా ఇలాంటి వివాదస్పద వ్యక్తులకు ఆలయ ధర్మకర్తగా నియమించి ఆలయ పవిత్రతను దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ పార్టీ పలుపడుతుందన్నారు.ఆలయ ధర్మకర్త జయప్రకాష్రెడ్డి పై దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ ఫిర్యాదు చేసి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏర్పుల మ హేష్, కొండ శ్రీధర్, సిలివేరు కనకమల్లే శ్, గొల్లపల్లి ఆంజనేయులు, రమేష్, స్వా మి, కనకచారీ, తదితరులు పాల్గొన్నారు.